మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 43 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | గురువారం 13 ఫిబ్రవరి 2025 | వెల : 2-00




# ప్రపంచాన్ని ఏఐ శాసిస్తోంది

## హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజ నిర్మాణమే నినాదంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు

### గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

- ప్రజలకు డిజిటల్ హెల్త్ కార్డులు
- పీ4 విధానంతో పేదరిక నిర్మూలన
- ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి
- రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- జీవనశైలి మార్చుకోగలిగితే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు
- రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుంది
- హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి. భాస్కర్ రావు తయారవుతారు

**స్వర్ణసాగరం గుంటూరు**

ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు. హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి. భాస్కర్ రావు తయారవుతారని ఆయన స్పష్టం చేశారు. బుధవారం గుంటూరులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2000 ఏడాదిలో కిమ్స్ తొలి ఆసుపత్రిని తాను ప్రారంభించానని ఆయన గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్లలో 5 వేల బెడ్స్‌తో ఐదు రాష్ట్రాలకు కిమ్స్ విస్తరించిందని చెప్పారు. క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. సంస్థ బాగుండాలంటే.. అందులో పని చేసే వాళ్లు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఉగాది రోజున పీ4 ప్రారంభిస్తున్నాము. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పబ్లిక్ – ప్రైవేట్– పీపుల్స్– పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. పెన్షన్ ఇచ్చినా, అన్నా క్యాంటీన్‌లో భోజనం పెట్టినా పేదల కోసమే. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లడుతూ.. రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజ - మిగతా3లో

## మళ్లీ అధికారంలోకి వస్తాం..

# అందరి లెక్కలు తేలుస్తాం



- కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ తిరోగమనమే
- వైఎస్సార్సీపీ తెచ్చిన ప్రతి పథకం రద్దు చేసిన కూటమి
- చంద్రబాబు ప్రతి పథకం.. మోసం, అబద్ధం
- రాబోయేది జగన్ 2.0 పాలన
- కూటమి పాలనపై మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజం

**స్వర్ణసాగరం గుంటూరు**

ప్రజలకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దారుణమైన పరిస్థితులు తప్పవని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్సీపీ నేతలతో జరిగిన భేటీలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "2019–24 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. ఆ టైంలో చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా పాలన నడిచింది. లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు డీబీటీ చేశాం. కోవిడ్ వల్ల ఆదాయం తగ్గినా హామీలు అమలు చేశాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం. కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశాం. మనం చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టారు. బాబు మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. రాష్ట్రంలో విద్య, - మిగతా3లో



## దోషులను అరెస్ట్ చేయడం మంచిదే

- లడ్డు కల్తీ వ్యవహారంలో దోషులను అరెస్ట్ చేయడం సంతోషకరం
- భవిష్యత్తులో కూడా ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ఉంది
- తిరుమల లడ్డూ కల్తీ ఘటన దురదృష్టకరం
- భక్తుల మనోభావాలు గాయపడకూడదు అన్నదే తన ఆవేదన
- కేరళలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయ సందర్శన

**స్వర్ణసాగరం తిరువనంతపురం**

తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో దోషులను అరెస్ట్ చేయడం సంతోషకరమని.. భవిష్యత్తులో కూడా ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ఉందంటూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కేరళలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయ సందర్శన అనంతరం మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. తిరుమల లడ్డూ కల్తీ ఘటన దురదృష్టకరమన్నారు. - మిగతా3లో

## రైతులకు కూలీలు దొరకడంలేదు



- ఉచితం.. అనుచితం!
- పథకాలతో పరాన్నజీవులను సృష్టిస్తున్నామా?
- ఏ పనీ చేయకుండానే రేషన్, డబ్బులు
- దీంతో పని చేయడానికి ఇష్టపడట్లేదు
- నిరాశ్రయులను ప్రధాన స్రవంతిలోకి తేవాలి
- దేశాభివృద్ధికి వారూ తోడ్పడేలా చేయాలి
- సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు

## రాజ్యసభకు కమల్ హాసన్?

- సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్ధతు ప్రకటించిన ఆయన..
- జూన్‌లో రాజ్యసభ నుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి
- ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డీఎంకే అధినేత,



# 28న అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ సమర్పణ

- సంక్షేమం-అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,
- మహిళలకు ఉచిత బస్సు
- ఈ ఏడాది నుంచే అమల్లోకి..
- 2025-26 బడ్జెట్ కసరత్తుపై సీఎం సమీక్ష



# అవినీతిమయ దేశాల జాబితా విడుదల!



**ఇంటర్నెట్ డెస్క్:** ప్రపంచ దేశాల్లో అవినీతి ఏ స్థాయిలో ఉందో చెబుతూ ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ (టీఐ) సంస్థ కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్‌ను విడుదల చేసింది. అవినీతి అత్యల్పంగా ఉన్న డెన్మార్క్ ఈ జాబితాలో తొలి స్థానం సొంతం చేసుకోగా భారత్ 96వ స్థానంలో నిలిచింది. వివిధ దేశాల్లోని నిపుణులు, వ్యాపారుల అభిప్రాయాల ఆధారంగా ప్రభుత్వంలో అవినీతి ఏ స్థాయిలో ఉన్నదో ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ ముదింపు వేసింది. మొత్తం 180 దేశాలతో ఈ లిస్టు సిద్ధం చేసింది. అత్యంత అవినీతిమయ దేశాలకు సున్నా స్కోరు, అవినీతి ఇసుమంతైనా లేని దేశాలకు 100 స్కోరు కేటాయించింది ఈ లిస్టు ప్రకారం, గత నివేదికలతో పోలిస్తే భారత్ స్కోరు స్వల్పంగా తగ్గింది. 2023 నివేదికలో భారత్ 38 పాయింట్లు, 2022 నాటి రిపోర్టులో 40 పాయింట్స్ సాధించింది. తాజాగా 2024 రిపోర్టులో భారత్ స్కోరు 38గా నిర్ధారించారు. ఇక భారత్ పొరుగు దేశాలై పాకిస్థాన్ 135వ స్థానం, శ్రీలంక 121 స్థానంలో ఉన్నాయి. బంగ్లాదేశ్ 149 స్థానంలో ఉండగా చైనా 76వ ర్యాంకు సొంతం చేసుకుంది. గతశతాబ్దంలో ఎన్నడూ లేని విధంగా అనేక దేశాల్లో అవినీతి పెరిగిందని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ పేర్కొంది. అగ్రరాజ్యాలైన అమెరికా, ఫ్రాన్స్‌తో పాటు నిరంకుశత్వ పాలన సాగుతున్న రష్యా, వెనిజువెలాలో కూడా ప్రభుత్వాల అవినీతి పెరిగిందని టీఐ పేర్కొంది. అమెరికా స్కోరు 69 నుంచి 65 పాయింట్లకు తగ్గి 24 స్థానం నుంచి 28 స్థానానికి పడిపోయింది. ఫ్రాన్స్ కూడా నాలుగు పాయింట్లు కోల్పోయి 25 స్థానానికి పరిమితమైంది. ఇక జర్మనీ మూడు పాయింట్లు కోల్పోయి 75 స్కోరుతో 15వ ర్యాంకుతో సరిపెట్టుకుంది.

ఇక ఈ జాబితాలో సౌత్ సుడాన్ కేవలం 8 పాయింట్ల స్కోరుతో అత్యంత అవినీతిమయ దేశంగా సోమాలియాను వెనక్కు నెట్టి తొలిస్థానంలోకి వచ్చింది. ఇక సోమాలియా 9 పాయింట్లు, వెనెజువెలా 10 పాయింట్లు, సిరియా 12 పాయింట్లతో ఆ తరువాత స్థానాల్లో నిలిచాయి. ప్రపంచంలో అవినీతి ఆందోళనకర స్థాయిలోనే ఉందని టీఐ అభిప్రాయపడింది. ఈ జాబితాలోని 32 దేశాలే అవినీతిని కొంతమేర అరికట్టగలిగాయని, మిగతా 148 దేశాల్లోని పరిస్థితి యథాతథంగా ఉండటం లేదా మరింత దిగజారడం చూశామని టీఐ పేర్కొంది.

# 28న అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ సమర్పణ

**అమరావతి**

2025-26 బడ్జెట్‌ను అభివృద్ధి - సంక్షేమం సమతూకంతో రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ కసరతుపై ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సమీక్షించారు. ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో నవంబర్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ నెల 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో 28వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల ఆర్థిక ఆరోగ్య సూచీలో రాష్ట్రం అట్టడుగు స్థాయిలో ఉంది. వైసీపీ ప్రభుత్వం భవిష్యత్ ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు తీసుకురావడం, మూలధన వ్యయంపై నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల రాష్ట్రంలో ఆర్థిక ప్రతికూల పరిస్థితులు తలెత్తాయి. కానీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇసుకను ఉచితంగా అందించడం కోసం ఆదాయాన్ని కూడా వదులుకుంది. అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే పింఛన్లు పెంచారు. పింఛన్లపై సగటున నెలకు రూ.2,720 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. వీటితో పాటు దీపం 2, అన్నా క్యాంటీన్ పథకాలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, ఉచిత బస్సు పథకాలను ఈ ఏడాది ప్రారంభిస్తున్నారు. దీంతో బడ్జెట్‌లో అటు పథకాలకు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలకు సమ ప్రాధాన్యం కల్పించేందుకు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల నేపథ్యంలో ప్రత్యేకసాయం అందించాలని 16వ ఆర్థిక సంఘాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబు కోరారు.



న్యూఢిల్లీ : 2023 చట్టం కింద ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల (ఇసిల) నియామకాలను సవాల్ చేస్తున్న పిటిషన్లను ఈ నెల 19న విచారిస్తామని సుప్రీం కోర్టు బుధవారం ప్రకటించింది. ఈ లోగా ఏమైనా సంభవిస్తే పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. ఆ పిటిషన్లను బుధవారం విచారిస్తామని ఇంతకుముందు ప్రకటించారని, కానీ వాటిని 19న విచారణ జాబితాలో చేర్చారని ఎన్‌జిఒ ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ (ఎడిఆర్) తరఫున హాజరవుతున్న న్యాయవాదిప్రశాంత్ భూషణ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సూర్య కాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనంతో చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ 18న రిటైర్ కానున్నారని, తాము సవాల్ చేసిన 2023 చట్టం కింద కొత్త సిఇసిని ప్రభుత్వం నియమించవచ్చునని, కనుక ఈ కేసును అత్యవసరంగా విచారించవలసి ఉందని ప్రశాంత్ భూషణ్ వాదించారు. 'మేము ఈ కేసు విచారణను 19కి నిర్ధారిస్తున్నాం. ఈలోగా ఏమైనా సంభవిస్తే పరిణామాలు తప్పవు' అని బెంచ్ స్పష్టం చేసింది. జస్టిస్‌కాంత్ అస్వస్థతతో ఉన్నందున కేసుల విచారణను 19న నిర్ధారిస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం రిజిస్ట్రీ తమకు తెలియజేసిందని ఎన్‌జిఒ తరఫున హాజరవుతున్న ప్రశాంత్ భూషణ్ చెప్పారు. ఇక అన్ని వ్యవహారాలను 19న విచారణకు చేపడతామని జస్టిస్ కాంత్ తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం ఈ నెల 3న ఈ కేసు విచారణను బుధవారానికి (12కు) నిర్ణయిస్తూ యోగ్యత ప్రాతిపదికను అంతిమంగా కేసును తేలుస్తామని స్పష్టం చేసింది. ప్రధాని, ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)తో కూడిన స్వతంత్ర కమిటీ ద్వారా నియామకానికి ఇసిలను ఎంపిక చేయవలసి ఉంటుందని 2023 నాటి తీర్పు స్పష్టం చేసిందని భూషణ్ అంతకుముందు చెప్పారు. 'వారు ఒక చట్టం తెచ్చారు. దాని కింద ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, మరొక మంత్రిని తీసుకువచ్చారు, ఆ విధంగా కమిషనర్ల నియామకం ప్రభుత్వం సంతుష్టి మేరకే జరుగుతుందన్న మాట. ఎన్నికల కమిషనర్ల నియామకానికి స్వతంత్ర కమిటీ ఉండడం అవసరం' అని భూషణ్ బెంచ్‌తో చెప్పారు. 2023 మార్చి 2 నాటి రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ప్రకారమే సిఇసి నియామకం జరపాలని కేంద్రాన్ని ఆదేశిం

## శృతిమించిన ర్యాగింగ్...

# ప్రైవేట్ పార్ట్స్‌కు డంబెల్

**తిరువనంతపురం :** కేరళలోని కొట్టాయం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యార్థుల వేధింపులకు సంబంధించిన దారుణమైన ఘటనలు వెలుగులో వస్తున్నాయి. కాలేజీలో చదివేందుకు వచ్చే జూనియర్లపై విచక్షణ మరిచి చిత్ర హింసలకు గురి చేసిన సీనియర్ల వేధింపులు దేశవ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ర్యాగింగ్ పేరుతో.. జూనియర్ల ప్రైవేట్ పార్టుల్లోకి ఏకంగా జిమ్ చేసే డంబుల్స్ దూర్చుతూ.. రాక్షసంగా ప్రవర్తించిన ఘటనలు ఆశ్చర్యపరుస్తున్నాయి.. దువుకునేందుకు వచ్చిన విద్యార్థులు.. అసభ్యకరంగా, విచక్షణ లేకుండా ప్రవర్తించడాన్ని తీవ్రంగా తప్పుపడుతూ.. ఈ తీవ్ర చర్యలకు పాల్పడిన విద్యార్థులపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. దీంతో.. వేధింపులకు కారణం అయిన యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని, విచారణ చేపట్టారు. కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో చదువుకునేందుకు అడుగుపెట్టిన జూనియర్లకు సీనియర్ల నుంచి వేధింపులు ఎదురవుతున్నాయి. అప్పుడే కాలేజీలో అడుగుపెట్టిన సీనియర్ల నుంచి ఎవరైనా సలహాలు, సూచనలు కోరుకుంటారు. తమ తర్వాత వచ్చిన వారికి సరైన కెరీర్ ఎంచుకునేందు తోడ్పడాలి. కానీ.. ర్యాగింగ్ పేరుతో తీవ్ర భౌతిక, మానసిక దాడులకు పాల్పడుతున్నారు కొందరు విద్యార్థులు. పరిధి దాటనంత వరకు ఏదైనా బాగానే ఉంటుంది. కానీ.. ర్యాంగింగ్ పేరుతో ఏకంగా జూనియర్ విద్యార్థులపై దాడులకు పాల్పడడంతో అంతటా ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ఈ పాలిటెక్నిక్ కాలేజీలో మూడో ఏడాది చదువుతున్న ఐదుగురు విద్యార్థులు.. జూనియర్లపై దారుణంగా ప్రవర్తిస్తున్నారు. జూనియర్లను బట్టలు ఇప్పించి మరీ వేధిస్తున్నారు. వారి ప్రైవేట్ పార్టుకు బలవంతంగా డంబుల్స్ వేలాడదీశారు. జామెట్రీ బాక్స్ లోని కంపాస్ లతో విద్యార్థులను గాయపరుస్తున్నారు. వీరి ప్రవర్తనకు అనేక మంది జూనియర్లు దారుణంగా గాయపడ్డారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలలుగా ఈ



దారుణాలు కొనసాగుతుండగా, వేధింపులు తాళలేక విద్యార్థులు పోలీసుల్ని ఆశ్రయించారు. దాంతో.. వీరి క్రూరత్వం గురించి బయటి ప్రపంచానికి తెలిసింది. విద్యార్థుల్ని వివిధ శిక్షల పేరుతో తీవ్రంగా గాయపరిచిన సీనియర్ విద్యార్థులు.. వారికి గాయలైనప్పుడు సైతం దారుణంగా ప్రవర్తించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో జూనియర్ విద్యార్థులు పేర్కొన్నారు. గాయల దగ్గర లోషన్ రాసి మంటపుట్టేలా చేసేవారని, వారు నొప్పితో ఏడుస్తుంటే.. సీనియర్లు నవ్వుకునే వారంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. కొన్నిసార్లు గాయాలకు రాసుకునే లోషన్ ను నోట్లో బలవంతంగా పోసోవారని.. ఆ ఘటనలన్నింటినీ చిత్రీకరించి.. ఎవరికైనా బయటకు చెబితే ఆ వీడియోలు బయటపెడతామని బెదిరించే వాళ్లని తెలిపారు. అక్కడ జరిగే ఘటనల గురించి చెబితే, జూనియర్లు చదువుకోకుండా చేస్తామని, ఒక్కరు కూడా కాలేజీలో ఉండరంటూ తీవ్రంగా భయపెట్టేవారని తెలిపారుఅలాగే.. ప్రతీ ఆదివారం నాడు సీనియర్లు మందు పార్టీ చేసుకుంటారని తెలిపిన విద్యార్థులు.. దానికయ్యే ఖర్చును జూనియర్లు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చేవారని చెప్పారు. అందుకు ఎవరైనా అంగీకరించకుంటే.. వారికి తీవ్రంగా కొట్టేవారని, ఇంకా అనేక చిత్రహింసలకు గురిచేసే వారంటూ తెలిపారు. ఈ వేధింపులు భరించలేక ఓ విద్యార్థి.. అతని తండ్రికి విషయం చెప్పగా, ఆయన ప్రోద్భలంతో విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ధైర్యం చేశారు. పోలీసులకు ఇచ్చిన కంప్లైంట్ లో అనేక ఆశ్చర్యకరమైన, దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి రావడంతో.. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఈ ఘటనపై సత్వరమే స్పందించిన పోలీసులు.. నిందితులైన విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఐదుగురు విద్యార్థులపై ర్యాగింగ్ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. వీరిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. కాగా.. కొచ్చిలో 15 ఏళ్ల పాఠశాల విద్యార్థి ఆత్మహత్య ఘటన తర్వాత ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. కొచ్చిలో మరణించిన విద్యార్థి.. తన సీనియర్లు వేధించడం వల్లే చనిపోయాడంటూ అతని తల్లి ఆరోపించింది.

## రాజ్యసభకు కమల్ హాసన్?

**చెన్నై :** సీనియర్ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే చర్చ తమిళనాట జోరుగా నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించిన ఆయన.. డీఎంకే అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 39 సీట్లను కూటమి కైవసరం చేసుకుంది. దీంతో ఆయన్ను పెద్దల సభకు నామినేట్ చేయాలని డీఎంకే భావిస్తోందన్నది ఆ ప్రచార సారాంశం. ఈ ఏడాది జూన్‌లో రాజ్యసభ నుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి. అయితే ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నారట. తాజాగా.. బుధవారం తమిళనాడు మంత్రి పీకే శేఖర్‌బాబు కమల్ హాసన్ నివాసానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. మరోవైపు కమల్ పార్టీ మక్కల్ నీది మయ్యమ్ ప్రతినిధి మురళి అప్పాస్.. తమ పార్టీకి ఓ రాజ్యసభ సీటు దక్కబోతుందనే విషయాన్ని ధృవీకరించారు. అయితే అది ఎవరనేది పార్టీ అధ్యక్షుడు కమల్ హాసనే నిర్ణయిస్తారని తెలిపారాయన. శేఖర్‌బాబుతో కమల్ జరిపిన చర్చల సారాంశాన్ని ఆయన మీడియాకు వివరించేందుకు నిరాకరించారు. 2018, ఫిబ్రవరి 21వ తేదీన కమల్ హాసన్ ఎన్ఎంఎం పార్టీని మధురైలో స్థాపించారు. అప్పటి నుంచి ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ప్రభావం చూపెట్టలేకపోయింది. 2019 సార్వత్రిక ఆయన పార్టీ పోటీ చేసినప్పటికీ. ఆశించిన ఫలితం సాధించలేకపోయింది. అయితే.. ఓటు షేర్ మాత్రం 3.72 శాతం దక్కించుకుంది. మరీ ముఖ్యంగా చెన్నై, కోయంబత్తూరు, మధురైలో భారీగా ఓట్లు పడ్డాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసినా.. ఒక్క సీటు గెలవలేకపోయింది. కోయంబత్తూరులో పోటీ చేసిన కమల్.. బీజేపీ అభ్యర్థి వనతిశ్రీనివాసన్ చేతిలో 1,728 ఓట్ల మెజారిటీలోఓటమి పాలయ్యారు. 2022 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసినా.. 140 స్థానాలకు ఒక్కటి కూడా గెలవలేకపోయింది.

## ఎన్నికల్లో ఉచితాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది మంచి పద్ధతి కాదని పేర్కొంది. ఉచితంగా రేషన్, డబ్బులు ఇస్తుంటే ప్రజలు పని చేసేందుకు ఇష్టపడరని వ్యాఖ్యానించారు. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. "దురదృష్టవశాత్తూ.. ఉచితాల వల్ల ప్రజలు పనిచేయడానికి ఇష్టపడటం లేదు. వాళ్లకు ఉచితంగా రేషన్ అందుతోంది. ఏ పనిచేయకుండా డబ్బులు వస్తున్నాయి" అని ధర్మాసనం అభిప్రాయపడింది. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశం మంచిదేనని, అయితే వారిని సమాజ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని పేర్కొంది. దీనిపై అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సమాధానమిస్తూ, పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే దశలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యల పరిష్కారానికి యోచిస్తోందని చెప్పారు. దీంతో ధర్మాసనం తిరిగి స్పందిస్తూ పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ ఎంత కాలం పనిచేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఆరు వారాల తర్వాత తిరిగి విచారణ జరుపుతామని పేర్కొంటూ కేసును వాయిదా వేసింది.

**రోహింగ్యా శరణార్థులపై..**

రోహింగ్యా శరణార్థులకు ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళ్లలో అవకాశం కల్పించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌పై కూడా సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. విద్య విషయంలో పిల్లల పట్ల వివక్ష ఉండరాదదన్న కోర్టు.. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది

## మోదీ విదేశీ పర్యటన.. విమానానికి బెదిరింపులు..



**ముంబై:** భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటన నేపథ్యంలో ఉగ్ర బెదిరింపు కాల్ రావడం తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి ముంబై పోలీసులకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో, రంగంలోకి దిగిన భద్రతా బలగాలు.. ఫోన్ చేసిన వ్యక్తిని తాజాగా అదుపులోకి తీసుకున్నారు. ఇదంతా ఫేక్ అని తేలడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల ప్రకారం.. ప్రధాని మోదీ విదేశీ పర్యటన సందర్భంగా బెదిరింపు కాల్ రావడం అధికారులను ఆందోళనకు గురిచేసింది. గుర్తు తెలియని వ్యక్తి ముంబై కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రయాణిస్తున్న విమానాన్ని లక్ష్యంగా చేసుకుంటామని వారు బెదిరించినట్టు చెప్పుకొచ్చారు. దీంతో, పోలీసు ఉన్నతాధికారులు వెంటనే ఈ సమాచారాన్ని భద్రత అధికారులకు చేరవేశారు. దీంతో, అలర్ట్ అయ్యారు. అనంతరం, ఫోన్ కాల్ చేసిన వ్యక్తని బుధవారం అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పేర్కొన్నారు. ఈ క్రమంలో అతడి మానసిక స్థితి సరిగాలేదని నిర్ధారించారు. ఇక, ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని పట్టుకోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఇదిలా ఉండగా.. భారత ప్రధాని మోదీ విదేశీ పర్యటన కొనసాగుతోంది. ఇప్పటికే ఆయన ఫ్రాన్స్, అమెరికాలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే మోదీ.. ఫ్రాన్స్‌లో పర్యటించి ఏఐపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక, అమెరికాలో పర్యటనలో భాగంగా మోదీ నేడు వాషింగ్టన్ చేరుకోనున్నారు. రేపు(గురువారం) అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో మోదీ భేటీ కానున్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి



**వాకాడు స్వర్ణసాగరం**

ఒప్పంద ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం ఒప్పంద ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పనబాక హేమంత్ ఎంపీడీవో అన్నపూర్ణ రావు, తహసిల్దార్ రామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పంద ఉద్యోగులను ఆయా ప్రభుత్వ సంస్థలకు అప్పగించడం స్వాగతిస్తు న్నామన్నారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నాగరాజు, రాజకుమారి, కస్తూరయ్య, సుబ్బయ్య, ఇంద్ర ప్రసన్న దావీదు తదితరులు పాల్గొన్నారు.

# పేషంట్ల నుంచి డబ్బులు వసూలు చేసినా చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్

చిత్తూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 12

జిల్లా లోని నెట్వర్క్ ఆస్పత్రులలో డా.ఎన్ టి ఆర్ వైద్యసేవ కింద వచ్చే పేషంట్ల నుంచి డబ్బులు వసూలు చేసినా ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు...బుధవారం జిల్లాసచివాలయం లోని సమావేశ మందిరంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద సేవలందించే నెట్వర్క్ ఆసుపత్రులలో ఫిర్యాదులు అందిన ఆసుపత్రులపై జిల్లా క్రమశిక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నెట్వర్క్ ఆసుపత్రుల ద్వారా డా .ఎన్టీఆర్ వైద్య సేవ కింద పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఈ సేవలు పొందేందుకు నెట్వర్క్ ఆస్పత్రులకు వచ్చే పేషెంట్ల నుండి డబ్బులు వసూలు చేసిన



వారిని ఇబ్బంది పెట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నెట్వర్క్ ఆసుపత్రుల వారు పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరోగ్య మిత్రులు వీరికి అవసరమైన సలహాలు వైద్య సేవలు అందించడం లో పూర్తి సహాయ సహకారాలు అందించేలా,ఆ దిశగా ఆరోగ్య మిత్రులు పనిచేసేలా చర్యలు చేపట్టాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా సమన్వయ అధికారి డా . సుదర్శన్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా నెట్వర్క్ ఆసుపత్రులకు సంబంధించి 31 ఫిర్యాదుల అందగా సంబంధిత ఆసుపత్రుల ప్రతినిధులతో ఫిర్యాదులకు సంబంధించిన పేషెంట్ల బిల్లులకు సంబంధించిన డాక్యుమెంట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు .ఈ సమావేశంలో సంబంధిత నెట్వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వనదేవతలకు ప్రత్యేక పూజలు

### కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సీఎం రేవంత్ రెడ్డి కావాలన్న కోరిన కోరిక నెరవేరింది

### రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు నెహ్రూ నాయక్





స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 12

డోర్నకల్ మండలం కాస్నా తండా గ్రామంలో సమ్మక్క సారలమ్మ మినీ జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. బుధ వారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్, వన దేవతలను దర్శించుకుని తల్లులకు ముక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు నెహ్రూ నాయక్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి సీఎం కావాలని కాస్నా తండా గ్రామం లో ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకుని కోరినట్లు ఆయన తెలిపారు. తను కోరిన కోరికలు తీరడంతో కాస్నా తండలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు వచ్చి వనదేవతలను దర్శించుకొని తల్లులకు మొక్కులు చెల్లించుకున్నామన్నారు. ప్రజలు పాడి పంటలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరుకున్నామని తెలిపారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీష్, సీనియర్ నాయకులు దేవ సింగ్ నాయక్, ఫకిరా,శంకర్, ప్రవీణ్ బాబు,ఇస్లావత్ అనిల్ ,తరుణ్, నవీన్,ఉపేందర్,నాని, లక్ష్మి, తదితరులు ఉన్నారు

# ఆర్టీసీ జోనల్ చైర్మన్ ను కలిసిన బిజెపి నేతలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12

ఇందుకూరుపేట మండల బిజెపి నేతలు పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారుఇందుకూరుపేటకు ప్రజల సౌకర్యం కొరకు గతంలో ఉన్న రింగు బస్సు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జోనల్ చైర్మన్ కలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు వాకాటి ప్రసాద్ అత్తిపాటి శరత్ నెల్లూరు వెంకట శేషయ్య నెట్రంబాక శివ ప్రసాద్ బుడం శ్రీనివాసులు ఉన్నారు

# గంజి శివపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన పట్టణ బీసీ సంక్షేమ సంఘం



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 11

హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజి చంద్రమౌళి కుమారుడు గంజి శివపై సోమవారం రాత్రి శాంతి స్థూపం వద్ద దాడి జరిగింది. కాగా బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ పట్టణ కమిటీ సభ్యులు గాయపడిన శివను ఎన్జీవోస్ కాలనీలో ఉన్న అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ గంజి శివపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ సమాజంలో ఇటువంటి సంఘటనలు సరైన విధానం కాదని బీసీలపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరిగితే బీసీలంతా ఏకమై ఐక్యమత్యంతో ఎదుర్కొంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్,ఉపాధ్యక్షులు చేపూరు నరసింహ చారి, గౌరవ అధ్యక్షులు కోలపాటి వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావు డి కొండ వెంకటేశ్వర్లు, రవికుమార్, ముసిని రామయ్య,ముసిని సాంబయ్య, శెట్టి శ్రీనివాస్, ఉదారి బద్రి, బోళ్ళ వెంకటేశ్వర్లు,మామిడి సోమయ్య, మోదాల నాగేశ్వరరావు,మోదాల వెంకటేశ్వర్లు,గుంటి యాదగిరి,కర్నే కృష్ణ,అబోద వెంకటేశ్వర్లు,నర్సింగ్ సత్యనారాయణ,వేముల వెంకటేశ్వర్లు, డి కొండ లక్ష్మీనారాయణ,అనీఫ్,వెంకటాచారి,ఆకారపు నరసింహ చారి,ఓరుగంటి మధు,వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు రాజకీయాలకతీతంగా నిర్వహించాలి



పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12

బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలురాజకీయాలకతీతంగా అందరూ కలిసిమెలిసి నిర్వహించాలని డాక్టర్ మునిరత్నం తెలిపారు. ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి ఏర్పాట్లపై బుధవారం అంబేద్కర్ భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునిరత్నం మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అంబేద్కర్ ఉత్సవాలను నామమాత్రంగా చేసేవారిమని ఈ ఏడాది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఇతర నాయకులు కలిసి మెలిసి ఐక్యమత్యంతో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. అంబేద్కర్ అన్ని కులాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగం రాశాడని ప్రతి ఒక్కరు అంబేద్కర్ జయంతి ఉత్సవంలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూతలపట్టు సర్పంచ్ మాస్లామని.రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ జీవరత్నం. చిత్తూరు చూడటౌన్ ప్లానింగ్ ఆఫీసర్ షణ్ముగం.నాయకులు రామమూర్తి. మురుగేష్. జయపాల్.టీచర్ రవీంద్ర. బీటెక్ నాగరాజు.ఉమాపతి. షణ్ముగం. . రమేష్.పురుషోత్తం. వెంకటరమణ. షణ్ముగం తదితరులు పాల్గొన్నారు

# లోకోస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి.: డిఆర్డిఏ పిడి శ్రీదేవి

### సంఘాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి.

చిత్తూరు,స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12

చిత్తూరు జిల్లాలో స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీల తోపాటు సమగ్ర వివరాలను క్రోడీకరించే విధంగా రూపొందించిన లో కో స్ యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి తెలిపారు. బుధవారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశంలో జిల్లాలోనీ అకౌంటెంట్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ యాప్ అంకురార్పణ చిత్తూరు జిల్లాలో జరిగిందని చెప్పారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ ప్రక్రియ ఊపొందుకున్న తరుణంలో విధిగా స్వయం సహాయక సంఘాల సమగ్ర వివరాల కోసం ఈ యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. దీనివల్ల పేపర్ లెస్ తరహాలో సమగ్ర వివరాలను నిక్షిప్తం చేసుకోవచ్చన్నారు. సంఘాల పుట్టుపూర్వోత్తరాలు, ఆర్థిక లావాదేవీలు, డి ఆర్ డి ఏ ద్వారా ఇచ్చిన రుణాలు, వాటిని




సంఘ సభ్యులు ఎలా సద్వినియోగం చేసుకున్నారు, సంఘాల బ్యాంకు ఆర్థిక లావాదేవీలు, రుణాల రికవరీ, ఆర్థిక కార్యక్రమాలు, సంఘాలకు పలు పథకాల ద్వారా అందుతున్నలబ్ధి, సంఘాల జీవనోపాదులు, సంఘ సభ్యులరికార్డులు, పుస్తకాల నిర్వహణ తో పాటు అన్ని సమగ్ర వివరాలను ఈ యాప్ లో నిక్షిప్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనివల్ల జిల్లావ్యాప్తంగా అన్ని సంఘాల సమగ్ర వివరాలను సులభతరంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. కావున ఈ యాప్ వినియోగం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ యాప్ వల్ల భవిష్యత్తులో సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా కొనసాగే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో మంచి ప్రయోజనాలకు నాందిగా మారుతున్న లోకోస్ విధానం పట్ల నిర్లక్ష్యం చేయకుండా సమగ్ర సమాచారాన్ని ఇందులో క్రోడీకరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే సంఘాల తీర్మానాలను కూడా సక్రమంగా కొనసాగించాలని, ప్రతి సంఘము ఆర్థిక క్రమశిక్షణ పాటించాలన్నారు.ఈ సమావేశంలో డిపిఎం సుబ్బారెడ్డి , ఏపీఎంలు హేమ ,జ్యోతి, అకౌంటెంట్లు పాల్గొన్నారు .

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# "అభాగ్యులకు అండగా" అమ్మ చారిటబుల్ ట్రస్ట్

### సేవా కార్యక్రమాలలో"దాత దొడ్ల మల్లికార్జున్"

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12



మండలంలోని కుడితిపాలెం గ్రామానికి చెందిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దొడ్ల మల్లికార్జున్ బడుగు బలహీన వర్గాల కష్టాలను దృష్టిలో పెట్టుకొని తన ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందించడంతోపాటు తాను తోడు నీడగా ఉంటూ ఆదుకోవడం పట్ల స్థానికులు అభినందిస్తున్నారు.కుడితి పాలెం గ్రామం పెద్ద సంగం లో మృతి చెందిన రేవుల పోలమ్మ కుటుంబానికి రూ 5000 ఆర్థిక సాయం అందించారు. గతంలో మృతిచెందిన గడ్డం ఆదిలక్షమ్మ అదేవిధంగా కాకర దిబ్బ కాలనీలో మృతి చెందిన మాణికల వెంకయ్య కుటుంబానికిఒక్కొక్కరికి రూ 5000 వంతున ఆర్థిక సాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్ఫూర్తి సహాయ సహకారాలతో తమ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు అప్పాని శ్రీనివాసులు ప్రవీణ్ శేషయ్య వెంకయ్య రామ్మోహన్ సుకుమార్ చిన్ను ఈరి ప్రవీణ్ గుమ్మడి సుకుమార్ దొడ్ల వెంకయ్య సూరి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# కోడిగుడ్లు మరియు మాంసం పై అపోహలు వద్దు: పశుసంవర్ధక శాఖ జేడి డా.ఎం. ప్రభాకర్



చిత్తూరు,స్వర్ణసాగరం,ఫిబ్రవరి 12

కోడిగుడ్లు మరియు మాంసం పై అపోహలు వద్దని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.ఎం. ప్రభాకర్ తెలిపారు.రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాదిని కోళ్ళలో నిర్ధారించడం దృష్ట్య (గోదావరి జిల్లా) జిల్లాలోని పశు సంవర్ధక శాఖ ముందస్తు చర్యగా జిల్లాలోని స్థానిక పశువుల వైద్యాధికారులచే తనిఖీ చేయగా, ప్రస్తుతం జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని మరియు జిల్లాలో కోళ్ళలో ఎటువంటి అసాధారణ మరణాలు నమోదు కాలేదని నిర్ధారించడమైనది. ముందస్తు వ్యాధి నిరోధక చర్యలలో భాగంగా జిల్లాలోని కోళ్ళ రైతులను తగు నివారణ చర్యలను చేపట్టి వ్యాదిని వ్యాపించకుండా జాగ్రత్త వహించగలరని సూచించడమైనది. ఇందులో భాగంగా ఇతర జిల్లాలు మరియు రాష్ట్రాల నుండి కోళ్ళ రవాణా విషయంగా స్థానిక చెక్ పోస్టు సిబ్బందిని అప్రమత్తం చేయడమైనది. అపోహలకు పోకుండా కోడి మాంసం మరియు గుడ్లు వినియోగించేవారు ఎప్పటిలాగే వినియోగించుకోగలరని తెలియజేయడమైనదని. కోడి గుడ్లు మరియు మాంసాలను బాగా ఉడికించి వినియోగించడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు ఏ సంస్థలు , శాఖలు దృవీకరించలేదని తెలియ జేయడమైనదని,బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి ఎటువంటి అపోహలు, ఆందోళనలను నివృత్తి చేయడానికి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమైనదని. బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణ చర్యల నిమిత్తమై మరిన్ని వివరముల కొరకు స్థానిక పశు వైద్యాధికారులను సంప్రదించగలరని ఆ ప్రకటన లో తెలిపారు.

# ఎస్ డబ్ల్యూ పిసిల ద్వారా పంచాయతీలకు ఆదాయ ఉత్పత్తిని పెంపొందించండి





### డిఎల్పిఓ పార్వతి

పూతలపట్టు స్వర్ణసాగరం ఫిబ్రవరి 12

పూతలపట్టు మండలంలో గల 15 గ్రామపంచాయతీలలో ఎస్ డబ్ల్యూ పిసిల ద్వారా వర్మి కంపోస్ట్ ఎరువులు తయారుచేసి పంచాయతీ ఆదాయ ఉత్పత్తి పెంపొందించాలని జిల్లా అధికారి డి ఎల్ పి ఓ పార్వతి తెలిపారు బుధవారం మండల కేంద్రంలో గల చిటిపిరాల గ్రామపంచాయతీ వడ్డేపల్లి గ్రామపంచాయతీ వావిల్ తోట పంచాయతీలందుగల వర్మీ కంపోస్ట్ తయారు చేసే కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ పార్వతి మాట్లాడుతూ ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్లకు చుట్టూ ఫెన్సింగ్ మరమ్మతులు చేపట్టి అక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా సూచనలు ఇచ్చారు మిగిలిన పంచాయతీలు కూడా ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్లను తొందరగా పనులు ప్రారంభించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులు చిటిపిరాల కార్యదర్శి లక్ష్మి వడ్డేపల్లి కార్యదర్శి రవి వావిల్ తోట కార్యదర్శి రవి సచివాలయ సిబ్బంది లు గ్రీన్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నికల్ కళాశాలను సందర్శించిన రాష్ట్ర సాంకేతిక విద్యా కమిటీ బృందం

సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12

సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలను రాష్ట్ర సాంకేతిక ఉన్నత విద్యా కమిటీ బృందం బుధవారం సందర్శించారు.కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్ ఎన్బిఏకు వెళ్తున్న నేపథ్యంలో సాంకేతిక విద్య బోర్డు సభ్యులు కళాశాలలో వివిధ విభాగాలను పరిశీలించారు.ఈ క్రమంలో రాష్ట్ర సాంకేతిక ఉన్నత విద్యా కమిటీ బృందం డాక్టర్ విజయ భాస్కర్,డాక్టర్ సుబ్బారెడ్డి తదితరులు కళాశాలను సందర్శించి ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్ కి సంబంధించిన విద్యార్థుల సామర్థ్యాలను,ల్యాబ్ వసతులను పరిశీలించడంతోపాటు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు.జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ల్యాబ్ను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రిజ్వాన్ ఆర్తరకు సూచిం చారు.మళ్లీ మార్చి నెలాఖరులో రెండో విడత పర్యటన ఉంటుందని బృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్ర మంలో ఎన్బిఏ కళాశాల కోఆర్డినేటర్ ప్రకాష్ నారాయణ,కళాశాల అధ్యాపకులు భరత్,ప్రభాకర్, జోత్స్న, రజాకర్ తదితరులు ఉన్నారు.



## పాఠశాలల్లో చార్లెస్ డార్విన్ జయంతి నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12

రేణిగుంట బాలురు, బాలికల పాఠశాలలో బుదువారం నాడు డార్విన్ జయంతి ఉత్సవాణ్ణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా సహాయ కార్యదర్శి ఓ.వెంకటరమణ, ఉపాధ్యాయులు మోహన్, లావణ్యలు పాల్గొన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు లావణ్య మాట్లాడుతూ డార్విన్ జీవ పరిణామం సిద్ధాంతం అంకిత భావంతో, నిర్విరామంగా కృషి చేస్తారన్నారు. అధ్యాపకులు మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంచు కోవాలి, పట్టుదలతో చదివి శాస్త్రవేత్తలు కావాలన్నారు. ఈ సందర్భంగా ఓ.వెంకటరమణ మాట్లాడుతూ డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని కనుక్కున్న తర్వాత జీవశాస్త్రంలో పెను మార్పులు సంభవించాయని తెలియజేశారు. పర్యావరణం బుద్ధి జీవులైన మానవులే పర్యావరణాన్ని కాపాడాలని అది మనకు ప్రకృతి నేర్పిన పాఠం. విద్యార్థి దశ నుండి సైన్స్ పట్ల ఆశక్తి పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు.

## యువతిపై పెట్రోల్ పోసి హత్యాయత్నం చేయబోయిన యువకుడు అరెస్ట్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 11



సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ ముత్తయ్య ఏఎస్ఐ లు బలరాం రెడ్డి,సురేందర్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ ముత్తయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లా బోనకల్ మండలం మొటమర్రి గ్రామానికి చెందిన సుందర్ ప్రమోద్ కుమార్ అనే వ్యక్తి అదే గ్రామానికే చెందిన తన స్కూల్ జూనియర్ యువతి(23)ని కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తుండడంతో యువతి 3 నెలల నుండి హుజూర్ నగర్ పట్టణంలోని తన మేనమామ ఇంటి వద్ద ఉంటూ కోదాడ రోడ్డకు గల దీపెన్ ఏఐ ఆఫీస్ నందు ప్రైవేట్ ఉద్యోగం చేస్తుందని సోమవారం మద్యాహ్నం 02.30 గంటల సమయంలో యువతికి ఫోన్ చేసి మాట్లాడాలని రమ్మని కోరగా ఆమె ఆఫీస్ నుండి బయటకు తన సోదరితో కలిసి రాగా తనను ఎందుకు ప్రేమించడం లేదని ఆమెతో గొడవపడి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్లో ఉన్న పెట్రోల్ ఆమెపై పోసి చంపడానికి ప్రయత్నించడంతో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయగా బుధవారం నిందితుడిని అరెస్టు చేసి ద్విచక్ర వాహనాన్ని సెల్ ఫోన్,పెట్రోల్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ ఐ వెల్లడించారు.

## జిల్లా పాస్టర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా యెహోషాపాతుఏకగ్రీవంగా ఎన్నిక



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 11

హుజూర్ నగర్ పట్టణములోని సీయోను షాలేము ప్రార్థన మందిరము నందు నియోజక వర్గ అధ్యక్షులు పాస్టర్ శామ్యూల్ గుండు ఆధ్వర్యములో జిల్లా పాస్టర్స్ కమిటీ సమావేశం జరిగింది.సమావేశంలో 150 మంది పాస్టర్లు పాల్గొని అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ ను యెహోషాపాతును హుజూర్ నగర్ నియోజక క్రిష్టియన్ పాస్టర్స్ కమిటీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నంది పాటి శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటి అద్యక్షుడు మీసాల గోవర్ధన్,గౌరవ సలహ దారులు కాసర్ల శ్రావణ్ కుమార్,జనరల్ సెక్రటరీ సైమన్,ట్రెజరర్ శామ్యూల్ కిరణ్ చేతుల మీదుగా ఎన్నిక చేయబడిన వారికి నియామక పత్రాలు అందజేస్తూ ఎన్నిక చేయబడిన వారికి శుభాకంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ మాట్లాడుతూ క్రైస్తవులు దైవసేవ మరియు సమాజ సేవ చేస్తూ అందరికీ మాదిరిగా జీవించాలని బోధించారు.ఈ కార్యక్రమంలో బిషప్ సుదర్శన్, ఆదాము,సంద్రపంగు ప్రసాద్, నతనీయేలు నాయక్, పౌలు రాజు,శామ్యూల్,రాంబాబు, రూబేను, ఇస్సాకు,సాల్మన్ నాయక్ మరియు తదితర పాలుపొందినారు.

## చెత్త నుండి సంపద కేంద్రాలు వినియోగంలోకి రావాలి..

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 12.



చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలన్నీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని డి ఎల్ పి ఓ రవీంద్రబాబు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం తాల్వాయిపాడు, శిరసనంబేడు గ్రామాలలో చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలములో 20చెత్త నుండి సంపద కేంద్రాలు( %హౌజ%) ఉన్నాయని, వాటిని సక్రమంగా పనిచేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి తడి చెత్త ,పొడి చెత్తను వేరు చేసి తద్వారా సేంద్రియ ఎరువు తయారు చేయాలని సూచించారు. తద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయాన్నారు. పరిసరాల అపరిశుభ్రత వల్ల వచ్చే వ్యాధులను నివారించడమే కాకుండా సంపద సృష్టి జరుగుతుందన్నారు. తద్వారా గ్రామాలు సస్య రక్షణ వైపు పురోగమిస్తాయని పేర్కొన్నారు. ఈ ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, తాల్వాయిపాడు సర్పంచ్ భర్త వీరకుమార్, ఎస్ డబ్ల్యూ పిసి వాచ్ మెన్ అముదమ్మ ఉన్నారు.

## మాజీ మంత్రి కాకాణి భూదందాపై జనసేన నేత విమర్శ

మనుబోలు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12



మాజీ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి భూ దందాపై బుధవారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బి సురేష్ నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రిపై విమర్శలు గుప్పించారు.దాదాపు రూ 230 కోట్లు విలువ చేసే భూములను తన అల్లునిబినామీ కంపెనీలకు సీఈఓ గా చేసి పేదల భూములకు తూట్లు పొడిచారని పేర్కొన్నారుపేద వర్గాల భూములను అతి తక్కువ ధరకు సేకరించి కంపెనీలద్వారా కోట్లు కొల్లగొట్టినట్లు జనసేన నేత ఆరోపించారుప్రజలు ఆలోచించి రానున్న స్థానిక ఎన్నికలలోవైసిపి ఆగడాలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని భవాని నాయుడు కంటే శ్రీలక్ష్మి చందూరి శ్రీహరి జాకీర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## గుప్త నిధుల కోసం తవ్వకాలు

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 12:



మండలంలోని ఇనుగుంట పంచాయతీ వజ్జవారిపాలెం గ్రామంలో చెరువు సమీపంలో ఉన్న శివాలయంలో గుప్తనిధుల కోసం గుర్తు తెలియని దుండగులు మంగళవారం రాత్రి తవ్వకాలు జరిపారు. దుండగులు ఆలయంలో ప్రవేశించి శివుని విగ్రహం తొలగించి మూడు అడుగులు లోతు గుంత తవ్వి అందులోని లోహాలను తీసుకెళ్లినట్లు తెలుస్తుంది. ఉదయం ఆలయంలో ప్రదక్షిణ చేసేందుకు వచ్చిన భక్తులు గమనించి గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్తులు ఆలయం చేరుకుని గేటు తాళాలను పగలగొట్టి శివుని విగ్రహం ధ్వంసం చేసినట్లు గుర్తించి పోలీసులు సమాచారం అందించారు. సంఘటనా స్థలం చేరుకున్న నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు, ఓజిలి ఎస్సై స్వప్న ఆలయమును పరిశీలించారు. గ్రామానికి చెందిన ఎవరైనా ఈ సాహసానికి పాల్పడ్డారా, దూర ప్రాంతాల నుంచి ఎవరైనా ఆలయంలో నిధులు చోరీ చేసేవారు వచ్చారా అనేది విషయంపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శివాలయంలో ప్రవేశించి గుప్తనిధుల కోసం ప్రయత్నించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ను పరిశీలిస్తున్న సీఈవో రవికుమార్ నాయుడు

ఐరాల, ఫిబ్రవరి 12 స్వర్ణ సాగరం



విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో కాలిపోయిన పరికరాలను పరిశీలించిన చిత్తూరు సీఈవో రవికుమార్ నాయుడు. బుధవారం ఐరాల మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ , ఎంపీడీవో ఆఫీస్ నందు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన పరికరాలను పరిశీలించారు, అక్కడ జరిగినటువంటి ప్రమాదమును అడిగి తెలుసుకున్నారు, ఎవరికన్నా ఏమైనా ప్రమాణం జరిగిందా అని కార్యాలయ సిబ్బందిని విచారించారు, ఆలయ సిబ్బంది సీఈవో రవికుమార్ తో వ్యక్తులకి ఎటువంటి అపాయం జరగలేదని తెలిపారు, అనంతరం శ్రీ శక్తి భవనమును షార్ట్ సర్క్యూట్ ప్రమాదమును పరిశీలించారు, ఏపిఎం నాగరత్నం తో మాట్లాడుతూ ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి రవికుమార్, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

స్వర్ణ సాగరం డోర్నకల్ ఫిబ్రవరి 12



డోర్నకల్ రాజు తండా పరిసరాలలో పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఉమా తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం సీఐ రాజేష్ ఆదేశాలతో రాజు తండా ఏరియాలో పోలీస్ లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రహాస్యంగా పేకాడుతున్న ఏడుగురును పట్టుకొని వారి దగ్గర నుంచి 1370 రూపాయలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. పోలీసులు మంగీలాల్, సైదులు, శ్రావణ్, ఉన్నారు

## గుండ్లపల్లి వేదగిరి వారి పల్లి సచివాలయం సందర్శించిన ఎంపీడీవో ధనలక్ష్మి

ఐరాల, ఫిబ్రవరి 12 స్వర్ణ సాగరం



గుండ్లపల్లి వేదగిరి వారి పల్లి సచివాలయం లను సందర్శించిన ఐరాల ఎంపీడీవో ధనలక్ష్మి. బుధవారం మండలంలోని వేదగిరి వారి పల్లి గుండ్లపల్లి సచివాలయం లను సందర్శించారు, పలు రికార్డులను తనిఖీ చేశారు, మిస్సింగ్ సిటిజను ఎం ఎస్ ఎం ఈ సర్వేల గురించి సచివాలయం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు, గుండ్లపల్లి వేదగిరి వారి పల్లి ఎస్ డబ్ల్యు పిసి షెడ్యూల్ తనిఖీ సమయంలో మిత్రులకు సలహాలు సూచనలు తెలియజేశారు క్లోరినేషన్ ఛాంబర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి పంచాయతీ కార్యదర్శి టీ. బేబీ,వేదగిరి వారి పల్లి పంచాయతీ కార్యదర్శి కృప,సచివాలయ సిబ్బంది సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కళ్యాణోత్సవం



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 12:-

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండల పరిధిలోని కుప్పనపల్లె గ్రామంలో వెలసిన శ్రీ కాలభైరేశ్వర స్వామి దేవస్థానం నందు మాఘ మాస పౌర్ణమి సందర్భంగా బుధవారం స్వామివారికి వైభవంగా కళ్యాణోత్సవం జరిగింది అర్చకులు మురళీధరాచార్యులు శంకర శర్మ మూలవర్లకు పంచామృత అభిషేకములు జరిపి ఉత్సవ మూర్తులకు సుగంధ పరిమళ పుష్పాలతో మేళ తాళాల భక్తుల హర్షద్వానాల మధ్య కన్నుల పండుగగా కళ్యాణోత్సవం నిర్వహించారు అనంతరం కుప్పనపల్లె గ్రామంలో గ్రామోత్సవం జరిగింది. కార్యక్రమమునకు గాయత్రి సుభాష్ కృష్ణప్ప రఘు గౌడు మునే గౌడు సంతోష్ పంచ మూర్తి సుబ్రహ్మణ్యం ప్రభాకర్ మురళి గౌడ్ ఉభయదారులుగా వ్యవహరించారు కుప్పనపల్లె గ్రామస్తులు మరియు కర్ణాటక తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త జయరామయ్యకు ఎంఎల్ఏ మురళీమోహన్ నివాళి



ఐరాల, ఫిబ్రవరి 12 స్వర్ణ సాగరం

ఐరాల మండలం, తిరుమలయ్యగారిపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త జయరామయ్య మృతి దేహానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నివాళ్ళు అర్పించారు. జయరామయ్య పరమపదించారన్న విషయం తెలుసుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ బుధవారం మధ్యాహ్నం జయరామయ్య నివాసానికి చేరుకుని ఆయన మృతిదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జయరామయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పార్టీ ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షుడు గిరిధర్ బాబు, చిత్తూరు పార్లమెంటు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కాళ భైరవేశ్వర స్వామి దేవస్థానం తవణంపల్లి శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**స్వర్ణసాగరం తవణంపల్లె ఫిబ్రవరి-12**

ఈనెల 26వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ఏక వాయు శివ లింగం కలిగిన తవనంపల్లి శ్రీ కాలభైరవ స్వామి గుడిలో 24 తేదీ సోమవారం నుండి మార్చి నెల రెండవ తేదీ వరకు ఉత్సవాలు జరుపబడును.

ఈరోజు శివుని సన్నిధిలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో జరుపబడింది.ఈ



కార్యక్రమంలో పాల్గొన్న విరాళ పత్రిక దాత కుమార్ చౌదరి, తవణంపల్లి గ్రామస్తులు వినాయక, తులసి కుమార్, శరవణ కుమార్, మోహన వేలు, సదాశివశెట్టి, పురుషోత్తం, కృష్ణమూర్తి, మాజీ ఉపసర్పంచ్ రామ్ కుమార్, ఢిల్లీ, దాము, మునస్వామి మేస్త్రి, వార్డు సభ్యులు పురుషోత్తం, ఈ ఎల్ రాజేష్, సీసీ కెమెరా మహేష్, సప్లయర్స్ వినాయక మోహన్, ఆటో సతీష్, రెడ్డప్ప, వేలు శెట్టి, రామస్వామి, పూజారి సుబ్రహ్మణ్యం, గిరి, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# అల్లప్పగుంట మార్గంలో రోడ్డు గుంతలు పూడ్చివేత

**గ్రామ సర్పంచ్ సేవా నిరతి పట్ల గ్రామస్తులు హర్షం**

**సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12**

సత్యవేడు మండలం అల్లప్పగుంట రోడ్డు మార్గంలోని గుంతలను పూడ్చి వేస్తున్నారు. సత్యవేడు నుంచి కన్నవరం ప్రధాన రోడ్డు మార్గం నుంచి అల్లప్పగుంట వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో పాటు అడుక్కో గుంతగ మారింది.ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనాలు పోవడానికి కూడా వీలు లేని పరిస్థితి నెలకొంది.పైగా ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని ఈ మార్గంలో వాహనదారులు



ప్రయాణం చేయాల్సి వస్తుంది.సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు గుంతలను కూడా పూడ్చకపోవడంతో దీనిపై అల్లప్పగుంట గ్రామ సర్పంచ్ మునస్వామి దృష్టి సారించారు.గ్రామస్తుల అభ్యర్థన మేరకు బుధవారం అల్లప్పగుంట గ్రామం నుంచి జడేరి వరకు గుంతలకు గ్రావెల్ను పటిష్టపరిచి జెసిపి వాహనం ద్వారా లెవలింగ్ చేయడం జరిగింది.దీంతో ప్రస్తుతం అల్లప్పకుంట రోడ్డు మార్గంలో వాహన రాకపోకలకు ఇబ్బందులు తప్పింది.ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ మునుస్వామి సేవ నిరతి పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మో రథోత్సవం

**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12**

మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మాఘశుద్ధ పౌర్ణమి బుధవారం ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి తెల్లవారుజామున అభిషేకం అర్చనలు విశేష పూజా కార్యక్రమాలను స్వామివారి బ్రహ్మరథోత్సవానికి రంగురంగుల పూలతో అలంకరణ ఈ సందర్భంగా వేద పండితులు రథోత్సవం ముందు రథాంగ హెూమాన్ని అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు గ్రామ పెద్దలు భక్తుల సమక్షంలో స్వామివారి ఉత్సవమూర్తిని మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకుని వచ్చిస్వామివారి ఉత్సవమూర్తిని రథోత్సవంలో ఉంచారు.వచ్చిభక్తులు గోవింద నామస్మరణ చేస్తూ బ్రహ్మ రథోత్సవాన్ని లాగారు. ఈ సందర్భంగా అరటి పండ్లు బెల్లం బురుగులు విసిరారు. బ్రాహ్మణులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని శంకర్ నారాయణరావు, శ్రీనివాస్ కుమార్



నాగ రాజేష్ కుమార్ వీరిచే ఏర్పాటు చేశారు. సార్వజనికులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని చంద్రశేఖర్,రాఘవేంద్ర గుప్తా, బ్రహ్మరథోత్సవం సందర్భంగా ఏఎస్ఐ రామాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ లు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలకు, ఆర్యవైశ్య పెద్దలకు, విద్యుత్ అధికారి సిద్దేశ్వరకు, పోలీస్ సిబ్బందికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య యూనిక్ ఐడి గురించి వివరించిన వ్యవసాయాధికారి



**కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12:**

పడమర గంగవరం ఆవులమంద రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ను మండల వ్యవసాయాధికారి పి. మధు బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండలంలోని రైతు సోదరులనుద్దేశించి మండల వ్యవసాయ అధికారి పి.మధు బాబు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది అని తెలిపారు. కావున పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవలెను అన్నారు. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని అన్నారు. రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో గల ముఖ్యాంశాలను రైతులకు వివరించారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య అన్నారు.పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది అన్నారు. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమి గల రైతులు గుర్తిం చడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొం దేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది అన్నారు. 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు దిగువ తెలిపిన ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలిపారు.

1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ 3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, 6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు, 7.సూక్ష్మసేద్యం పై రాయితీ,8.పంట రుణాలు 9.పెట్టుబడి సాయం నమోదు విధానం: రైతులు దిగువ తెలిపిన పత్రాలను తీసుకుని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి రైతు గుర్తింపు సంఖ్య (11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందే ప్రక్రియను పూర్తి చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాము అని అన్నారు.

1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ 3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్ /1బి అడంగల్ ) పూర్తి వివరములకు రైతు సేవా కేంద్రంలో ఉన్న గ్రామ సహాయకులను సంప్రదించవలసిందిగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఇరిగినేనికి ఘనంగా నివాళులు



**కనిగిరి ప్రతినిధి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12**

మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతి నాయుడు ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా బుధవారం వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు చిత్ర పటానికి కనిగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వి వి మనోహర్ వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల వీరభద్రయ్య, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఐ వి నారాయణ బ్రాహ్మ సంఘం రాష్ట్ర సెక్రెటరీ సంగరాజు సాయి మనోజ్ పూలమాలవేసిపూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ఇరిగినేని తిరుపతి నాయుడు ఎంతగానో కృషి చేశారని ఆయన అన్నారు. వివి మనోహర్రావు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం లో పేద ప్రజల సంక్షేమానికి ఇరిగినేని చేసిన కృషి అపారమైనదని వారు అన్నారు. ప్రజల హృదయాల్లో ఇరిగినేని చిరస్మరణీయుడు అని కనిగిరి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఐవి నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఐ వి నారాయణ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్ గొల్లపల్లి ఉప సర్పంచ్ ధనుంజయ్, ఆర్య వైశ్య నాయకులు పైడిమర్రి శ్రీనివాసులు, బొగ్గరపు శ్రీను, వికలాంగుల హక్కుల వేదిక నాయకులు శ్రీరామలక్ష్మి, నారపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎలమంద, పాలడుగు నాగేశ్వరరావు, పగ్గాల వెంకటేశ్వర్లు తిరుపతయ్య, ప్రజా హక్కుల వేదిక నాయకులు బత్తుల సునీల్, మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు భారతి ఇండ్ల రామకృష్ణ చలువాది నారాయణ, జర్నలిస్టులు తాతపూడి శ్యాం, గోన దానయ్య ఒలేటి రాధాకృష్ణమూర్తి తది తరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు విస్తృతం చేస్తాం :అధ్యక్షులు కేశవులు,



**చిత్తూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి12**

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలను విస్తృతం చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిత్తూరు నియోజకవర్గ కమిటీ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు కేశవులు, బాలసుబ్రమణ్యం తెలిపారు. బుధవారం స్థానిక ఏపీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో నియోజకవర్గ కమిటీ సభ్యుల సమావేశం కేశవులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఏపీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయానికి మౌలిక వసతుల కల్పన, జిల్లా మహాసభల విజయవంతం పై చర్చించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు నియోజకవర్గ నాయకులు నాగరాజు, మురళీకృష్ణ, కుబేర్దన్, ఉమా శంకర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# "ఆలయ ప్రధాన అర్చకులు" రంగరాజన్ పై దాడి 'అత్యంత హేయం'

**సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోడూరు సత్యం**

**నెల్లూరు స్వర్ణ సాగరం**



చిలుకోటి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడి అత్యంత హేయమని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోడూరు సత్యం ఖండించారు బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ విషయమై తెలియజేస్తూ దాడిని ప్రేరేపించడం దాడి చేయడం క్షమించరాని నేరమన్నారు దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. రామరాజ్యం పేరుతో ఓ సైకో సమాజంలో సమరసత సాధనలో సద్భావన సాధనకై కృషి చేస్తున్న రంగరాజన్ పై దాడి చేసి ధనాన్ని బలవంతంగా సేకరించాలని ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు తాను చేసిన పనికిమాలిన పనికి దైవ స్వరూపులు శ్రీరాముని వాడుకోవడం అతని దుశ్చర్యకు నిదర్శనం అన్నారు ఇటువంటి విషయాలను సామాజిక సమరసత తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు కొందరు ఈ విషయాన్ని సంఘపరివార్ కు ముడి పెట్టడాన్ని ఆయన నిరసించారు

# లింక్ ఏ ఆర్ టి కేంద్రాన్ని తనిఖీ చేసిన డి యం డి ఓ



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 12**

బంగారుపాళ్యం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ని లింక్ ఏ ఆర్ టి కేంద్రాన్ని బుధువారం డేటా మానిట రింగ్ మరియు డ్యాకు మెంటేషన్ ఆఫీసర్ డి యం డి ఓ శంకర్ తనిఖీ చేసారు కేంద్రంలో హెచ్ ఐ వి,ఏయిడ్స్ వ్యాధి గ్రహస్థులకు అందుతున్న సేవలు గురించి ఎంతమంది సేవలు పొందుతున్నారని అడిగి తెలిదుకున్నారు ఈ సందర్బంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఏయిడ్స్ బాధితులు మందుల కోసం దూర ప్రాంతాలకు పోవాల్సిన పనిలేదని బంగారుపాళ్యం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నే హెచ్ ఐ వి, ఏయిడ్స్ కు మందులు ఉచితంగా పనిదినాల్లో అందిస్తారని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శిరీష,కౌన్సిలర్ బాబు,ల్యాబ్ టెక్నీషన్ లు జయచంద్ర,భువనేశ్వరి,సద్దాం తదితరులు పాల్గొన్నారు

# శ్రీలక్ష్మి గణపతి శిలా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 12:**



సిఎస్ పురం మండలం లోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మి గణపతి శిలా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కనిగిరి మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భగా కదిరి బాబురావుకి ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల భారతి నారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి భూమిరెడ్డి వెంకట రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి ముత్యాల రమణారెడ్డి, జి. రమణారెడ్డి, జి.తిరుమలకొండా రెడ్డి, పెద్దిరెడ్డి రామిరెడ్డి, పాలగుళ్ళ మోహన్ రెడ్డి, నారాయణ రెడ్డి, యస్ శివారెడ్డి, పట్నం తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ సాటిన జిల్లా పోలీస్ లను అభినందించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్





**ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12:**

ఈ నెల 7, 8, 9 తేదీల్లో అనంతపురంలో రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రకాశంజిల్లా పోలీస్ శాఖకు తరపున 30 ప్లస్ ఏజ్ గ్రూప్ విభాగంలో పోలీసులు వివిధ విభాగాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి పలు పతకాలు కైవసం చేసుకున్న ఆర్ ఎస్సై సురేష్, కానిస్టేబుల్ ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సర్టిఫికెట్స్ మెడల్స్ ను ఎస్పీ చేతుల మీదగా అందచేసినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన ఏ ఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ ఎస్సై సురేష్ 100 మీటర్ 200 మీటర్, లాంగ్ జంప్ 4x100 మీటర్ మరియు 4x 400 మీటర్స్ లో వరుసగా 4 గోల్డ్,1 సిల్వర్ మెడల్స్, 2) కె. శ్రీనివాసరావు 400ఎం, 800ఎం, 4x100ఎం, హై జంప్, 4x400ఎం వరుసగా 4 గోల్డ్,1 సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒకవైపు జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు క్రీడల పట్ల ఆసక్తితో నిరంతరం ప్రాక్టీస్ చేస్తూ పతకాలు సాధించి ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని ఇనుమడింపజేయడం గర్వకారణమని, అలాగే త్వరలో బెంగుళూరు లో జరగనున్న జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలో కూడా సత్తా చాటి జిల్లా పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని కోరారు. జిల్లా పోలీస్ శాఖలో ప్రతిభ గల పోలీస్ సిబ్బంది క్రీడలలో పాల్గొనాలన్నారు. సిబ్బందిలో ఉన్న క్రీడా కౌశల్యాన్ని గుర్తించి, తద్వారా వారిలో పోటీతత్వాన్ని సహకారాన్ని పెంపొందిస్తామని, క్రీడలలో వారికి ప్రోత్సాహం అందిస్తూ అన్ని విధాలా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తీర్ణత శాతంలో జిల్లాలోనే మడకశిర మొదటి స్థానంలో నిలవాలి

**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12**



నియోజకవర్గంలోని అన్ని మండలాల ఏం ఈ ఓ లతో ఆర్ % బి వసతి గృహం నందు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను బోధించే విధంగా చూడాలని ఉత్తీర్ణత శాతం పెంచాలని జిల్లాలోని మొదటి స్థానంలో ఉండే విధంగా చూడాలని సూచించారు. నియోజకవర్గంలోని స్కూల్ భవనాల స్థితిగతులు అడిగి తెలుసుకొని శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని పునర్నిర్మించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్య శాఖ అధికారులకు సూచించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యాశాఖను నిర్వీర్యం చేశారని నాడు నేడు పథకం ద్వారా వైసీపీ నాయకుల జోబులు నిండాయని ఉపాధ్యాయులను మద్యం షాపుల దగ్గర కాపలాకు పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆ విధంగా కాకుండా ఇప్పు దున్న కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రి నారా లోకే ష్ విద్యార్థులకు అన్ని సౌకరా ్యలు వసతులు ప్రభుత్వపరంగా కల్పిస్తున్నారని ఆ వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి ఉన్నతమైన స్థానానికి ఎదిగే విధంగా విద్యాభ్యాసం నేర్పించే విధంగా చూడాలని ఏం ఈ ఓ లకు సూచించారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి అన్ని మండలాల విద్యాధికారులు, మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, లక్ష్మీనారాయణ, గణేష్, ప్రధాన కార్యదర్శి, రంగే గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ బీమ్ రాజ్ పాల్గొన్నారు.

# చింతలపాలెంలో కుక్కల దాడికి 20 గొర్రె పిల్లలు మృతి

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 12.**



సి యస్ పురం మండలం అరివేముల గ్రామపంచాయతీ చింతలపాలెం గ్రామంలో

వీధి కుక్కల దాడి ఘటనలో 20 గొర్రె పిల్లల మృతి చెందగా పది గొర్రె పిల్లలకు గాయాలైన సంఘటన చోటుచేసుకుంది గ్రామానికి చెందిన చింతం మల్లికార్జున అనే గొర్రెల కాపరి తన పొలం వద్ద గొర్రెలదొడ్డి ఏర్పాటు చేసుకొని అందులో తన గొర్రె పిల్లల్ని ఉంచాడు అందులో మొత్తం 40 గొర్రె పిల్లలు ఉండగా తన పొలం దగ్గరికి వెళ్లిన సమయంలో మా గ్రామానికి చెందిన వీధి కుక్కలు గుంపుగా వచ్చి హఠాత్తుగా గొర్రెల దొడ్డి పైకి వచ్చి దాడి చేసి 20 గొర్రె పిల్లల్ని చంపి వేసినట్లు మరొక పది పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయని బాధితుడు చింతం మల్లికార్జున తెలిపారు. దీంతో జీవనాధారం లేకుండా పోయిందని వాపోయారు విషయం తెలుసుకున్న మండల పశువైద్యాధికారి మునీర్ తన సిబ్బందిని పంపించి చికిత్స చేయడంతో పది గొర్రెపిల్లలు కోరుకున్నట్లు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ గొర్రె పిల్లలని కూడా నెలలోపు వయసు కలిగి ఉన్నాయని తాను ఎంతో జాగ్రత్తగా గొర్రె పిల్లల్ని కాపాడుకుంటూ వచ్చానని కుక్కల దాడి వల్ల గొర్రె పిల్లల్ని పోగొట్టుకున్నట్లు తెలిపారు.

# తోలుబొమ్మలాట ధర్మవరం వాసి కు ఘన సత్కారం

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12:**



ధర్మవరం మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మలాట కళాకారుడు, గురువు షిండే చిదంబర రావుకు బొంబాయిలో ఇటీవల అతని ప్రదర్శనకు ఘన సత్కారం లభించింది. ఈ సందర్భంగా చిదంబరం మాట్లాడుతూ ఇటీవల బొంబాయి లోని కేటీ ఏరియాలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి తోలుబొమ్మలాట కళాకారుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ ప్రదర్శనలో తనతో పాటు 8మంది కళాకారులు తోలు ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ తరపున ప్రదర్శించిన మా తోలుబొమ్మలాట అందరిని విశేషంగా ఆకట్టుకుందని తెలిపారు. తాను 48 సంవత్సరాలుగా తోలుబొమ్మలాట కళాకారుడుగా, గురువుగా ఉంటున్నానని, భారత దేశము, ఇతర దేశాలైన లండన్, జర్మనీ, స్పెయిన్, ఈజిప్ట్, మెక్సికో, ప్యారిస్, ఫ్రాన్స్, ఉమెన్ మస్కట్ దేశాలలో నా ప్రదర్శన నిర్వహించడం గర్భంగా ఉందని, భారతదేశ సంస్కృతి కళలనుచేయుడం నిజంగా నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ ప్రధాని మోడీతో కూడా తాను ప్రశంసలు అందుకోవడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కళాకారులను మరింత ఆదుకునే దిశలో చర్యలు చేపట్టాలని తెలిపారు.

# ప్రజా సంక్షేమం కొరకే ఈ పౌర్ణమి గరుడసేవ కార్యక్రమాలు

**ఆలయ అడక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12:**



ధర్మవరం, ప్రజా సంక్షేమం కోసమే ప్రతినెల పౌర్ణమి గరుడసేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణ నందు పౌర్ణమి గరుడ సేవలను నిర్వహించారు. తొలుత స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన తదుపరి, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామివారిని వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఆశీనులు చేశారు. అర్చకులు కోనేరాచార్యులు మకరంద బాబు భాను ప్రకాష్ చక్రధర్ స్వామి వారిని ప్రత్యేక పూజలతో పాటు వివిధ పూలలతో అలంకరణ చేసిన వైనం అందరిని ఆకట్టుకుంది. అనంతరం చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ధర్మవరం పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానములలో నిర్వహించే సాంప్రదాయ పద్ధతిలో ఇక్కడ ఈ గరుడ సేవలను నిర్వహిస్తున్నామని, దాతల సహాయ సహకారములతోనే చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహణలో రాష్ట్రానికి మంచి శుభం కడుగుతుందని వారు తెలిపారు. దాతలైన ఉమాదేవి, రంగయ్య దంపతుల పేరిటన ప్రత్యేక పూజలతో పాటు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా వారిని ఘనంగా సత్కరించారు. తదుపరి అన్నమయ్య సేవామండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు అందర్నీ ముగ్ధుల్ని చేశాయి. ఈ సందర్భంగా అన్నమయ్య సేవా మండలి ఆధ్వర్యంలో, దాతల సహకారంతో మధ్యాహ్నం 500 మందికి పైగా భక్తాదులకు భోజన పంపిణీ కూడా చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, పట్టణ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

**మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12:**



ధర్మవరం, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని జివిఇ జెడ్పి ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. తదుపరి ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ" జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు విద్యార్థి దశలో ఆచరించదగిన అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో ప్రతిభ ఘనపరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో జి. అలేఖ్య, ఎస్. చరిత, వి. సృజన అనే విద్యార్థులకు పాఠశాల హెడ్మాస్టర్, స్వచ్ఛంద సేవా సంస్థల వారి చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తల్లం నారాయణమూర్తి, సభ్యులు మనోహర్ గుప్తా, రమేష్, కార్యదర్శి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# ప్రకాశం జిల్లా వైసీపీ కార్యదర్శిగా కనిగిరి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12:**



కనిగిరి పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్ కు వైసీపీలో జిల్లాస్థాయి పదవి వరించింది. కౌన్సిలర్ గా వైసీపీని తనదైన శైలిలో బలోపేతం చేస్తూ స్థానికంగా క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్న శ్రీరామ్ సతీష్ సేవలను గుర్తిస్తూ ఆ పార్టీ అధిష్టానం ప్రకాశం జిల్లా వైసీపీ కార్యదర్శిగా నియమించడం జరిగింది. తనకు పదవి తగ్గినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మడకశిర నూతన విద్యుత్ శాఖ ఏ డి



**గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 12**

మడకశిర నూతన విద్యుత్ శాఖ ఏ డిగా రఘు మంగళవారం బాధ్యతలు తీసుకొన్న సందర్భంగా బుధవారం గుడిబండ మండల కేంద్రం మరియు మోరుబాగల్ విద్యుత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన విద్యుత్ శాఖ ఏడి రఘు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ గుడిబండ మండల కేంద్రంలోని రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని, ఆయన తెలియజేశారు. అదేవిదంగా మోరుబాగల్ విద్యుత్ కార్యాలయన్ని తనిఖీ చేయడానికి వచ్చిన ఎ డి రఘుని గ్రామంలో రైతులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మద్దనకుంట ఫిడర్ ఓవర్ లోడ్ ఉన్నందున రోజుకు ఆరు గంటలు కూడా విద్యుత్ అనేది సరాపర చేయడం లేదు. రాత్రిపూట 12 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ అనేది సరఫరా చేస్తున్నారు. ఆ సమయంలో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరుత పులులు ఎలుగుబంట్లు తదితర వన్యప్రాణులతో రైతులు ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ ఏడి ని రైతులు కోరడమైనది. ఈ సందర్భంగా ఏడి రఘు సానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఈ విశ్వనాధ్ రామకృష్ణప్ప, గంగరాజు, చంద్రశేఖర్, రంగస్వామి, రైతులు పాల్గొన్నారు.

# ఎద్దుల పందెంలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేత

**బహుమతులు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12.**



సి యస్ పురం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో శ్రీలక్ష్మి గణపతి శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల సందర్భముగా నిర్వహించిన ఎద్దుల పందెం లో గెలిచిన విజేతలకు కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు టీడీపి మండలపార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య )క్లస్టర్ ఇంచార్జి సీనియర్ నాయకులు ఎన్ సి మాలకొండయ్య, మాజీ జడ్పీటీసీ ముత్యాల సుబ్బారెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ వేంకటాద్రి , చెరుకుపల్లి వెంకటరెడ్డి బహుమతులను అందజేశారు.

# ఘనంగా మన్నేపల్లి కార్తీక్ పుట్టినరోజు వేడుకలు

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 12.**



సి యస్ పురం మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ రోజు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వ్యక్తిగతంగా, వాట్సప్ ద్వారా, ఫేస్బుక్ ద్వారా, ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే తిరుపతినాయుడు వర్ధంతి వేడుకలు



**తిరుపతి నాయుడుకి నివాళులర్పించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**

**పామూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12.**

కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు 8వ వర్ధంతి వేడుకలు బొట్లగూడూరు మోపాడు గ్రామంలో ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఇరిగినేని రవీంద్ర బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన రావు , గుర్రం వెంకటేశ్వర్లు బొట్ల గూడూరు మోపాడు గ్రామంలోని ఏర్పాటు చేసిన మహనీయుడి విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం మోపాడు తిరుపతి నాయుడు ఘట్ నందు చేరుకొని ఆమహనీయుడుకు పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నాయుడు అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు ను ఫార్మర్ రిజిస్టర్ చేపించుకోవాలి



**మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్**

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 12.**

పొలం ఉన్నటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవ కేంద్రం దగ్గరకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు. ఈరోజు సిఎస్పురం మండలంలోని బోయమడుగుల డిటి పల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సాగు చేసినటువంటి జొన్న, వరి కంది పంటలను సందర్శించారు. ప్రస్తుతం వరి పంటలో ఆకు చుట్టు పురుగును గమనించడం జరిగింది. నివారణకు గాను కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు కలిపి పిచికారి చేయవలెనని తెలిపారు. కంది పంట మొగ్గ, పూత కాయ దశలో ఉందని ప్రస్తుతం మారుకా మచ్చల పురుగు ఆశించింది అని, మొగ్గలను, పూతలను గూడుగా చేసుకొని లోపల ఉండి తిని పంటను నష్ట పరుస్తున్నాయని తెలిపారు. నివారణకు ఎకరాకి ఏమామేక్టిన్ బెంజోయేట్ 80గ్రాములు లేదా నోవాల్యూరాన్ 200 యం ఎల్ లేదా ఇండాక్సికార్బ్ 200 యం ఎల్ మరియు వేప నూనె 1లీటర్ తో పాటు 13–0–45 ను 2కేజీలు కలిపి పిచికారి చేయవలెను అని తెలిపారు. ఉధృతి మరీ ఎక్కువగా ఉంటే స్పైనోసాడ్ 60 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ ల్యామిడ సైహ్యాలోత్రిన్ (యాంప్లిగో) 100 యం ఎల్ లేదా ఫ్లూబెండి ఏమైడ్ 40 యం ఎల్ లేదా బ్రోఫ్లానిలైడ్ 300 జి / ఎల్ 25 యం ఎల్ లేదా ఐసోసైక్లోసెరామ్ 240 యం ఎల్ ఏదో ఒక మందును 13–0–45 ఎకరాకి 2 కేజీలు కలిపి పిచికారి చేయవలెను అని తెలిపారు. అనంతరం గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పొలం ఉన్నటువంటి ప్రతి రైతు రైతు సేవ కేంద్రం దగ్గరకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే రైతు సెల్ నెంబర్ కి 11 అంకెల ఫార్మర్ ఐడి రావడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలు రైతులకు లబ్ధి చేకూరాలంటే తప్పనిసరిగా ఫార్మర్ ఐడి అవసరం అవుతుందని తెలిపారు. అనంతరం పంట నమోదు గురించి రైతులకు వివరించడం జరిగింది. పంట నమోదు చేసుకున్నటువంటి రైతులు రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి వారు వేసినటువంటి సర్వే నెంబర్లు అదే పంట నమోదు చేశారా లేదా అని ఒకసారి వెరిఫై చేసుకొని తంబు వేసి ధ్రువీకరించవలసి ఉంటుందని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ తరుపున అమలవుతు న్నటువంటి వివిధ పథకాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పి. రవి, పర్వీన్ బేగం గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది.

# మహాశివరాత్రి వేడుకల పనులను పరిశీలించిన ఈవో గిరిరాజు నరసింహ బాబు



**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 12:**

సి యస్ పురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా జరుగుతున్న పనులను శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బందికి దేవస్థానం ఆవరణలో దేవస్థానం చుట్టుపక్కల నిర్వహిస్తున్న పనులపై ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికలతో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, ఆలయ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సంతనూతలపాడు చీమకుర్తి పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ ఎస్పీ ఏ ఆర్ దామోదర్





**పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూరేలా చూడాలి**

**బ్లాక్ స్పాట్ల వద్ద రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలి**



**చీమకుర్తి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12:**

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి బుధవారం జిల్లా ఎస్పీ సంతనూతలపాడు, చీమకుర్తి పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, మహిళా సహాయక కేంద్రం, రికార్డ్ రూమ్, లాకప్ రూమ్, మెన్ వెయిటింగ్ హాల్, రైటర్ రూమ్, ఎస్సై రూమ్ లను చీమకుర్తి పాత పీఎస్ స్థలాన్ని పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో సీజ్ చేసిన వాహనాలు వస్తువులు ఆరా తీసి వాటిని త్వరితగతిన డిస్పోసల్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నియంత్రణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని తక్షణమే విచారించి బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని, మహిళలు చిన్నారులకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వాటిని అరికట్టాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించేలా చూడాలని, ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.పోలీసు స్టేషన్ల లోని సిబ్బందితో మాట్లాడి వారి పని తీరు, వారు నిర్వహించే విధులు, ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సాంకేతికను అందిపుచ్చుకొని నేరాలను ఛేదించాలని, ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ చూపాలని, నీట్ టర్న్ అవుట్ లో ఉండాలని, స్టేషన్ ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే పిటిషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించి వారి పిర్యాదుల పరిష్కారం జరిగేలా భరోసా కల్పించాలన్నారు. విధుల్లో ప్రతిభ చూపే వారికి తగిన గుర్తింపు, రివార్డ్స్ ఉంటాయన్నారు. అనంతరం ఎస్ ఎన్ పాడు చెరువు మలుపు వద్ద రోడ్డు ప్రమాదాలు సంభావ్యత ఎక్కువ ఉండే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాలను ఎస్పీ పరిశీలించి, ప్రమాద ముఖ్య కారకాలను విశ్లేషించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వారికి పలు సూచనలు తెలియచేసినారు. బ్లాక్ స్పాట్ ఉన్న ప్రదేశాల వాహనాలు వేగాన్ని నియత్రించేలా స్పీడ్ బ్రేకర్స్, సుస్పష్టమైన సైన్ హెచ్చరిక బోర్డులు, మలుపుల వద్ద రేడియం బ్లింకర్స్ స్టిక్కర్స్ ఏర్పాటు చేయాలని, అలాగే రోడ్లపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ ఎన్ శ్రీకాంత్ బాబు, చీమకుర్తి సీఐ సుబ్బారావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎస్ ఎన్ పాడు ఎస్సై అజయ్ బాబు, చీమకుర్తి ఎస్సై వెంకట కృష్ణయ్య సిబ్బంది ఉన్నారు.

# పది ఎకరాలు ఉన్న రైతుకు కూడా డ్రిప్పు, స్ప్రింక్లర్లు వచ్చేలా చూస్తాం

**రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత హామీ**

**3మండలాల రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు పంపిణీ**

**కోళ్ల పెంపకం యూనిట్లు కూడా అందజేత**

**పరిటాల కుటుంబం గురించి మరోసారి మాట్లాడితే ఊరుకునేది లేదు**

**ప్రకాష్ రెడ్డి ట్రాప్ లో వైసీపీ శ్రేణులు పడవద్దన్న పరిటాల సునీత**



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12:**

అనంతపురం జిల్లా వంటి కరవు ప్రాంతంలో రైతులకు డ్రిప్పు స్ప్రింక్లర్లు ఎంతో అవసరమని అందుకే 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా వీటిని సబ్సిడీపై అందించేలా చూస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల రైతులకు సబ్సిడీపై మంజూరైన డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేశారు. మూడు మండలాలకు చెందిన 840 మంది రైతులకు ఇవి మంజూరు కాగా బుధవారం రోజు 214 మంది రైతులకు వీటిని అందజేశారు. వీటి విలువ రెండు కోట్ల 60 లక్షలు ఉంటుందని అధికారులు తెలియజేశారు. ఇందులో అనంతపురము రూరల్ మండలంలో 195 మందికి, ఆత్మకూరు మండలంలో 314 మందికి, రాప్తాడు మండలంలో 331 మంది రైతులకు వీటిని మంజూరు చేశారు. రాప్తాడు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, అధికారులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. మరోవైపు ఈ మూడు మండలాలకు చెందిన రైతులకు పెరటి కోళ్ల పెంపకం యూనిట్లను కూడా మంజూరు చేశారు. అనంతపురం రూరల్ మండలంలో 54మందికి, ఆత్మకూరు మండలంలో 55 మందికి, రాప్తాడు మండలంలో 20మందికి చొప్పున మొత్తం 129మందికి మంజూరు చేశారు. వీటిని అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్రిప్పు, స్ప్రింక్లర్లను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇవి మంజూరు కాక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ఎన్నికల చివరి ఏడాదిలో అరకొరగా మంజూరు చేశారన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తోందన్నారు. అయితే ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ ఉంటుందని 10 ఎకరాలు ఉన్న రైతుకు 70శాతం సబ్సిడీ ఉందన్నారు. 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా పూర్తిస్థాయిలో సబ్సిడీ అందించాలని ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా త్వరలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు 90శాతం సబ్సిడీపై మంజూరు చేసే విధంగా చేస్తామని సునీ త అన్నారు. పెరటి కోళ్ల పెంపకం ద్వారా చాలా ఆదాయం ఉంటుందని ఇంటి వద్దనే ఉండి ఉపాధి పొందవచ్చన్నారు. ఒక యూనిట్ విలువ 6వేలు కాగా సబ్సిడీ రూ.3600 అందిస్తున్నట్లు చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఇది పూర్తిగా రైతులు పక్షాన నిలబడుతున్న ప్రభుత్వం అని ఆమె స్పష్టం చేశారు.

**వైసీపీ శ్రేణులు ప్రకాష్ రెడ్డి ట్రాప్ లో పడవద్దు**

అధికారంలో ఉండగా కనీసం గ్రామాలకు రోడ్లు కూడా వేయలేని ప్రకాష్ రెడ్డి అధికారం పోయాక రాజకీయ కక్షలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చాలా గ్రామాలకు రోడ్లు వేశామని ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. అలాగే బీటీ రోడ్లు కూడా పెద్ద ఎత్తున మంజూరు చేశామన్నారు. త్వరలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అయితే ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రకాష్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల కనగానపల్లి మండలం గుంతపల్లిలో వ్యక్తిగత కారణాలతో ఇద్దరు వ్యక్తులు గొడవపడితే. అది పరిటాల కుటుంబం పై నెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇందులో ఇరు వర్గాలకు గాయాలయ్యాయని ఇరువర్గాల మీద కేసులు కూడా పెట్టారన్నారు. అలాంటప్పుడు పరిటాల కుటుంబం ప్రమేయం ఎక్కడ ఉందని ఆమె ప్రశ్నించారు. ప్రకాష్ రెడ్డి ఇంటి వద్దకు కనీసం కుక్కలు కూడా పోలేదని వైసీపీ శ్రేణులను తన వైపు తిప్పుకునేందుకు పరిటాల కుటుంబాన్ని మధ్యలోకి లాగుతున్నారని అన్నారు. ప్రకాష్ రెడ్డి ట్రాప్ లో పడితే వైసీపీ శ్రేణులు దెబ్బ తినే అవకాశం ఉందని ఆయన కుట్రలను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పోలీసులను అడ్డం పెట్టుకుని మహిళలని కూడా చూడకుండా అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. ఇప్పుడుఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా పరిటాల కుటుంబాన్ని లాగుతున్నారని.. మరోసారి ఇలాంటివి జరిగితే ప్రకాష్ రెడ్డి పై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్**

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 12:**



ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణంలో భూములు, నివాస గృహాలు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లింపులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ అన్నారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం పొదిలి నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హనీప్ మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు నివాస గృహాలు కోల్పోయిన వారికి ఇప్పటివరకు పరిహారం అందించలేదన్నారు. మండల పరిధిలోని ఏ కొత్తపల్లి, రేగుల చెలక, గుంత చెన్నంపల్లి, ఉప్పలపాడు, సిఎస్పురం, కె అగ్రహారం తదితర ప్రాంతాల పరిధిలో నిర్మిస్తున్న బి కే వి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించకుండానే రోడ్డు నిర్మాణ పనులు చేపడు తుండడం పట్ల భూములు కోల్పోతున్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా భూములు ఇళ్ళు కోల్పోతున్న వారికి పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భూములు, గృహాలు కోల్పోతున్న వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు 1002 కోట్లు చెల్లించాల్సి ఉందని అన్నారు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ మండలంలో అనేక గ్రామాలలో ఇళ్లస్థలాలు లేక పేదలు ఇబ్బంది పడుతున్నారు అని వెంటనే ఇళ్లస్థలాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, సన్న పురెడ్డి తిరుపతిరెడ్డి, బి జేసురత్నం, పి నరసిం హులు, డోలా తిరుపతయ్య, జి ఏసుదాసు, కె థామస్ పాల్గొన్నారు.

## బిజినెస్

# దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ టారిఫ్‌ల దడ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ కుప్పకూలాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పెంపునతో వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో దలాల్ స్ట్రీట్ బెంబేలెత్తుతోంది. ఎఫ్ఐఐలు తరలిపోవడం, రూపాయి పతనం, దేశీయంగా ఎలాంటి సానుకూలాంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు భారీ నష్టాలను చవి చూస్తున్నారు. మంగళవారం సెషన్‌లోనూ బ్యాంకింగ్, ఆటో, లోహ, ఐటి స్టాక్స్ నేల చూపులు చూడటంతో మార్కెట్లు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1,018 పాయింట్లు లేదా 1.32 శాతం పతనమై 76,293కు దిగజారింది. ఇంట్రాడేలో ఏకంగా 1,281 పాయింట్లు క్షీణించి 76,030.59 కనిష్ట స్థాయిని తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 310 పాయింట్లు లేదా 1.32 శాతం కోల్పోయి 23,071 వద్ద ముగిసింది. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో తీవ్రంగా నష్టపోయాయి. స్మాల్ క్యాప్ 3.40 శాతం, మిడ్‌క్యాప్ 2.88 శాతం చొప్పున పతనమయ్యాయి. రియాల్టీ 3.14 శాతం, ఇండిస్ట్రియల్ 2.87 శాతం, క్యాపిటల్ గూడ్స్ 2.59 శాతం, లోహ సూచీ 2.23 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9 లక్షల కోట్లు పైగా హరించుకుపోయి రూ.408 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. ఐదు సెషన్లలో మొత్తంగా రూ.16.97 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. దీంతో మదుపర్లు ఆ మొత్తాన్ని కోల్పోయినట్లయ్యింది. సెన్సెక్స్-30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టీ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడింగ్ కాగా.. బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద నమోదవుతోంది. గడిచిన రెండు నెలల్లో స్మాల్ క్యాప్ స్టాక్స్ 17.5 శాతం పతనమయ్యాయి. 131 సూచీలు 52 వారాల కనిష్ట స్థాయిని తాకాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతు లపై 25 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించడం తో రెండో రోజు అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లలో ప్రతికూ లత నెలకొంది. విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) భారత మార్కెట్ల నుంచి ఈక్విటీ తరలించుకుపోవడం కొనసాగుతోం ది. ఫిబ్రవరి 10న రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 9.94 బిలియన్ డాలర్లు విలువ చేసే ఈక్విటీలను విక్రయించారు. ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పొవెల్ టారిఫ్, ద్రవ్యోల్బణంపై సెనెట్ బ్యాకింగ్, హౌసింగ్ అర్బన్ అఫైర్స్ కమిటీ ముందు మాట్లడనున్నారు. భవిష్యత్తులో వడ్డీ తగ్గింపునపై సంకేతాలు ఇవ్వొచ్చనే అంచనాలు ఇన్వెస్టర్లను అవిశ్వాసానికి గురి చేస్తోన్నాయి. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించినప్పటికీ మార్కెట్లలో కనీసం జోష్ లేకపోవడం పరిశ్రమ వర్గాలను ఆందోళనకు గురి చేస్తోంది. మరోవైపు ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించినప్పటికీ.. బడ్జెట్‌లో మధ్య తరగతికి ఆదాయ పన్ను పరిమితిని పెంచినప్పటికీ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై పెరుగుతున్న అనుమానాలు ఇన్వెస్టర్లను అమ్మకాలకు మొగ్గ చూపేలా చేస్తోన్నా యని నిపుణులు భావిస్తున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్లకు దూరంగా ఉండటమే మేలని అభిప్రాయపడుతోన్నారు.

### బంగారం@ 88,500



న్యూఢిల్లీ : బంగారం ధర భగ్గుమంటోంది. పేద, సామాన్యులు కొనలేని స్థాయికి చేరింది. ఒక్క రోజులోనే రూ.2,430 పెరిగింది. మునుపెన్నడూ లేని స్థాయిలో 10 గ్రాములు అపరంజి రూ.88,000 మార్క్‌ను దాటేసింది. ట్రంప్ టారిఫ్ యుద్ధ భయాలు, రూపాయి పతనం పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.88,500గా పలికిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. గత వారం ముగింపు నాటికి అపరంజి ధర రూ.86,070గా నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1,000 పెరిగి రూ.97,500గా పలికింది. అపరంజి ఒక్క పూటలోనే రూ.2వేల పైగా పెరగడం ఆందోళనకరం. ప్రపంచ మార్కెట్‌లోనూ స్పాట్‌గోల్డ్ ఔన్స్ ధర రూ.2,900 డాలర్లను దాటేసింది. ఔన్స్ ధర 3,000కే చేరొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ పరిణమాలు, వరుసగా పడిపోతున్న రూపాయి విలువ బంగారం ధర పెరుగుదలకు కారణమని ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అమెరికా దిగుమతి చేసుకునే అల్యూమినియం, స్టీల్‌పై 25 శాతం సుంకం విధిస్తామని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడంతో బంగారం ధర భగ్గుమంది. ట్రంప్ వాణిజ్య యుద్ధ భయాలతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే బంగారానికి డిమాండ్‌ను పెంచింది. టారిఫ్‌లు పెరిగితే ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందన్న భయాలు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### భారీగా పడిపోయిన పామాయిల్ దిగుమతులు



భారత్ పామాయిల్ దిగుమతులు 2025 జనవరిలో 14 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. అదే సమయంలో సోయా దిగుమతులు భారీగా పెరిగాయి. సోయా దిగుమతులు మునుపటి సంవత్సరంతో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువ నమోదయ్యాయి. పామాయిల్ శుద్ధి చేసేందుకు అయ్యే ఖర్చు.. దానివల్ల సమకూరే మార్జిన్లు సోయా దిగుమతులకు కారణమైనట్లు నిపుణులు చెబుతున్నారు. పామాయిల్ దిగుమతులు పడిపోవడానికిగల కొన్ని కారణాలను విశ్లేషిస్తున్నారు. దిగుమతి చేసుకున్న పామాయిల్ రిఫైనింగ్ మార్జిన్లు తక్కువగా ఉంటున్నాయి. చాలా కంపెనీల రెవెన్యూపై దీని ప్రభావం పడుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో కొన్ని ప్రాంతాలు పామాయిల్ ధరలను టన్నుకు 80-100 డాలర్లు తగ్గించాయి. అయినప్పటికీ దిగుమతులు మందగించాయి. ఇండోనేషియా, మలేషియా వంటి ప్రధాన పామాయిల్ ఉత్పత్తి దేశాలు ఎగుమతి సరఫరాలను కఠినతరం చేశాయి. ఇది సోయా నూనె వైపు మళ్లడానికి మరింత ప్రోత్సహించింది. ప్రపంచంలోనే అత్యధికంగా కూరగాయల నూనె(ఎడిబుల్ ఆయిల్)లను కొనుగోలు చేస్తున్న భారత్ పామాయిల్ దిగుమతులు తగ్గడం ప్రపంచ మార్కెట్లపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు భావిస్తున్నారు. భారత్ నుంచి డిమాండ్ తగ్గడంతో మలేషియా పామాయిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరిలో పామాయిల్ దిగుమతులు స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నప్పటికీ అవి సాధారణం కంటే తక్కువగానే ఉంటాయని భావిస్తున్నారు. సోయా దిగుమతులు కొద్దిగా తగ్గవచ్చని, సన్‌ఫ్లవర్ నూనె దిగుమతులు స్వల్పంగా పెరగవచ్చని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈఏ) అంచనా వేసింది.

# హెూమ్ లోన్ తీసుకుంటున్నారా?



మీరు కూడా ఇల్లు కొనడానికి లేదా వస్తువులు కొనడానికి మొదటిసారి గృహ రుణం తీసుకోవాలని ఆలోచిస్తుంటే, మీరు దాని గురించి ప్రతిదీ అర్థం చేసుకోవాలి. మీరు గృహ రుణం తీసుకునే సమయంలో ఎక్కువ కాలం ఈఎంఐలతో కొనసాగకూడదను కుంటే, గృహ రుణం తీసుకునే ముందు మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. తద్వారా మీరు రుణాన్ని సులభంగా తిరిగి చెల్లించవచ్చు. అధిక ఈఎంఐ భారాన్ని మోయాల్సిన అవసరం లేదు. గృహ రుణం తీసుకునేటప్పుడు ముందుగా మీ ఈఎంఐ ని లెక్కించండి. లోన్ మొత్తం, వడ్డీ రేటు, లోన్ కాలపరిమితి ఆధారంగా మీరు ముందుగానే ఈఎంఐని అంచనా వేయవచ్చు. చాలా బ్యాంకులు ఇప్పటికే మీకు ఈఎంఐ వివరాలను అందిస్తాయి. మీ నెలవారీ వాయిదాలు ఎంత అవుతాయో మీరు సులభంగా తెలుసుకోవచ్చు. ఇది మీ బడ్జెట్‌కు సరిపోతుందో లేదో నిర్ణయించుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది. రుణంలో ప్రధాన సమస్య వడ్డీ రేటు. ఇది మీ ఈఎంఐ ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి గృహ రుణం తీసుకునే ముందు, వివిధ బ్యాంకుల వడ్డీ రేట్ల గురించి తెలుసుకోండి. అలాగే ఏ బ్యాంకు మీకు తక్కువ వడ్డీ రేటు ఇస్తుందో నిర్ధారించుకోండి. తద్వారా మీ ఈఎంఐ తగ్గుతుంది. రుణ వ్యవధి ఎక్కువైతే ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ వడ్డీ ఎక్కువగా ఉంటుంది. అందుకే మీ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రుణ వ్యవధిని ఎంచుకోండి. స్వల్పకాలిక రుణాలపై వడ్డీ రేటు తక్కువగా ఉంటుంది కానీ ఈఎంఐ ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణాలపై ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ మీరు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. గృహ రుణం తీసుకునే ముందు మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను సరిగ్గా అంచనా వేయండి. లోన్ ఈఎంఐ చెల్లించిన తర్వాత కూడా, పొదుపు కోసం మీ దగ్గర తగినంత డబ్బు ఉందని నిర్ధారించుకోండి. అధిక ఖర్చుల కారణంగా ఈఎంఐ లు చెల్లించడం కష్టం కావచ్చు. ఇది ఆర్థిక ఒత్తిడిని పెంచుతుంది. చాలా బ్యాంకులు మీ గృహ రుణానికి ముందస్తు చెల్లింపు చేసే అవకాశాన్ని మీకు అందిస్తాయి. మీరు ప్రారంభంలో మంచి మొత్తాన్ని చెల్లిస్తే మీ రుణం తగ్గుతుంది. మీ ఈఎంఐ కూడా తక్కువగా ఉంటుంది. గృహ రుణం తీసుకునేటప్పుడు, వడ్డీ రేటును మాత్రమే కాకుండా, బ్యాంకు విధించే ఇతర ఛార్జీలను కూడా గుర్తుంచుకోండి. మీరు రుణాన్ని ముందుగానే చెల్లించాలనుకుంటే, తర్వాత ఊహించని ఖర్చులను ఎదుర్కోవాల్సిన అవసరం లేకుండా జరిమానాల గురించి తెలుసుకోండి. కొన్ని బ్యాంకులు గృహ రుణాలతో పాటు బీమా పథకాలను కూడా అందిస్తాయి. ఇవి రుణం తిరిగి చెల్లించే సమయంలో ఏవైనా ఊహించని సంఘటనల నుండి రక్షణ కల్పిస్తాయి. కానీ బీమా నిబంధనలు, ఛార్జీలను తెలుసుకోవడం ముఖ్యం. గృహ రుణం తీసుకునేటప్పుడు, మీ ఆరోగ్యం, పిల్లల చదువు లేదా ఇతర అవసరాలకు తగినంత డబ్బు మీ వద్ద ఉందని నిర్ధారించుకోండి.

## స్పోర్ట్స్

# వారెవ్వా!.. శుబ్‌మన్ గిల్ ప్రపంచ రికార్డు



టీమిండియా యువ ఓపెనర్, వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ సూపర్ సరికొత్త చరిత్ర లిఖించాడు. వన్డేల్లో సౌతాఫ్రికా బ్యాటర్ హాషీం ఆమ్లా పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. ఇంగ్లండ్‌తో మూడో వన్డే సందర్భంగా శతకం బాదిన 'ప్రిన్స్' ఈ ఘనత సాధించాడు. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025కి ముందు టీమిండియా స్వదేశంలో ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా తొలుత నాగ్‌పూర్‌లో నాలుగు వికెట్ల తేడాతో పర్యాటక జట్టును ఓడించిన రోహిత్ సేన.. కటక్‌లో జరిగిన రెండో వన్డేలోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేసింది. తద్వారా సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది.

### గిల్ సూపర్ సెంచరీ

ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య అహ్మదాబాద్ వేదికగా నామామాత్రపు మూడో వన్డేలోనూ గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలనే లక్ష్యంతో ఉంది. నరేంద్ర మోదీ స్టేడియంలో బుధవారం నాటి ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే, గత మ్యాచ్‌లో శతకం(119) బాదిన కెప్టెన్, ఓపెనర్ రోహిత్ శర్మ(1) ఈసారి విఫలం కాగా.. మరో ఓపెనర్ శుబ్‌మన్ గిల్ మాత్రం సెంచరీతో మెరిశాడు.

### తొలి యాభై ఇన్నింగ్స్‌లో

మొత్తంగా 102 బంతులు ఎదుర్కొని 112 పరుగులు సాధించాడు. గిల్ ఇన్నింగ్స్‌లో ఏకంగా పద్నాలుగు ఫోర్లతో పాటు మూడు సిక్సర్లు ఉన్నాయి. ఈ క్రమంలోనే గిల్ హాషీం ఆమ్లాను అధిగమించాడు. వన్డేల్లో ఆడిన తొలి యాభై ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతేకాదు.. ఒకే వేదికపై మూడు ఫార్మాట్లలో శతకం బాదిన ఐదో బ్యాటర్‌గానూ శుబ్‌మన్ గిల్ చరిత్రకెక్కాడు. ఇక ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో బౌల్డ్ కావడంతో మూడో వన్డేలో గిల్ సెంచరీ ఇన్నింగ్స్‌కు తెరపడింది.

### కోహ్లి కూడా ఫామ్‌లోకి

ఇక ఈ మ్యాచ్‌తో మరో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా ఫామ్‌లోకి వచ్చాడు. అహ్మదాబాద్‌లో 55 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 52 పరుగులు సాధించాడు. మరోవైపు.. నాలుగో నంబర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా అద్భుత హాఫ్ సెంచరీ(64 బంతుల్లో 78)తో మెరిశాడు. ఇదిలా ఉంటే.. 2019లో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన శుబ్‌మన్ గిల్ ఇప్పటి వరకు 50 వన్డేలు, 32 టెస్టులు, 21 టీ20లు ఆడాడు. వరుసగా ఆయా ఫార్మాట్లలో 2587, 1893, 578 పరుగులు చేశాడు.

### చరిత్ర సృష్టించిన కోహ్లి..
### భారత తొలి బ్యాటర్‌గా అరుదైన రికార్డు



అహ్మదాబాద్ వన్డే సందర్భంగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సరికొత్త చరిత్ర సృష్టించాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి ఇంగ్లండ్‌పై అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. ఓవరాల్‌గా ఈ జాబితాలో కోహ్లి ఆరో స్థానంలో ఉన్నాడు.

కాగా గత కొంతకాలంగా కోహ్లి వరుస వైఫల్యాలతో సతమవుతున్న విషయం తెలిసిందే. గత పన్నెండు ఇన్నింగ్స్‌లో అతడు చేసిన పరుగులు వరుసగా 4, 1, 5, 100లి, 7, 11, 3, 36, 5, 17, 6, 6. ఈ క్రమంలో సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ లోనైనా కోహ్లి ఫామ్‌లో?కి వస్తాడని భావిస్తే.. మోకాలి గాయం కారణంగా నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు.

**కేవలం ఐదు పరుగులు**

అనంతరం కటక్‌లో జరిగిన రెండో వన్డేతో పునరాగమనం చేసిన కోహ్లి పూర్తిగా విఫలమయ్యాడు. ఎనిమిది బంతులు ఎదుర్కొని ఒక ఫోర్ సాయంతో కేవలం ఐదు పరుగులు చేసి నిష్క్రమించాడు. ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో ఫిల్ సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి వికెట్ కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో అహ్మదాబాద్ వేదికగా మూడో వన్డేలోనైనా బ్యాట్ ఝులిపిస్తాడని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్న తరుణంలో కోహ్లి ఓ అరుదైన ఘనత సాధించడం విశేషం. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంగ్లండ్‌పై నాలుగు వేల పరుగులు పూర్తి చేసుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. కాగా కోహ్లి ఇంగ్లండ్‌పై ఇప్పటి వరకు ఎనిమిది శతకాలు బాదడంతో పాటు 23 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. సగటు 41.23.

**హాఫ్ సెంచరీతో మెరిసిన కోహ్లి**

ఇదిలా ఉంటే.. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా ఇప్పటికే 2-0తో సొంతం చేసుకుంది. ఇరుజట్ల మధ్య బుధవారం నాటి నామమాత్రపు మూడో వన్డేకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం ఇందుకు వేదిక. ఇందులో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బౌలింగ్ ఎంచుకుని భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే, ఆదిలోనే టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్క పరుగు మాత్రమే చేసి అవుటయ్యాడు. మార్క్ వుడ్ బౌలింగ్‌లో ఫిల్ సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. మరోవైపు.. వన్‌డౌన్ బ్యాటర్ కోహ్లి(52), ఓపెనర్ శుబ్‌మన్ గిల్ ఇద్దరూ అర్ధ శతకాలు పూర్తి చేసుకున్నారు. ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చిన కోహ్లి అవుటయ్యాడు.

### ఇంగ్లండ్‌కు ఊహించని షాక్.. అతడికి గాయం



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు ముందు ఇంగ్లండ్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ మెగా టోర్నీ ముంగిట ఆ జట్టు కెప్టెన్ జోస్ బట్లర్ గాయపడ్డాడు. అహ్మదాబాద్ వేదికగా టీమిండియాతో జరుగుతున్న మూడో వన్డేలో బట్లర్ కుడి చేతి భుజానికి గాయమైంది. భారత ఇన్నింగ్స్ సందర్భంగా బంతిని ఆపే క్రమంలో జోస్ గాయపడ్డాడు. దీంతో అతడు నొప్పితో విల్లవిల్లాడు. అయితే నొప్పి తీవ్రంగా ఉండడంతో బట్లర్ మైదానాన్ని వీడాడు. అతడు తిరిగి మైదానంలోకి రాలేదు. ఈ క్రమంలో ఇంగ్లండ్ స్టాండిన్ కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్ వ్యవహరిస్తున్నాడు. అదేవిధంగా బట్లర్‌కు సబ్‌స్ట్యూట్‌గా రెహాన్ ఆహ్మద్ ఫీల్డ్‌లోకి వచ్చాడు. కాగా అద్భుతమైన ఫామ్‌లో ఉన్న బట్లర్ గాయపడటం నిజంగా ఇంగ్లండ్‌కు గట్టి ఎదురు దెబ్బ అనే చెప్పాలి. ఇప్పటికే యువ ఆటగాడు జాకబ్ బెతల్? గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేది అనుమానంగా మారగా.. తాజాగా బట్లర్ గాయం ఇంగ్లండ్ టీమ్ మెనెజ్‌మెంట్‌ను ఆందోళన కలిగిస్తోంది. అయితే బట్లర్ గాయం తీవ్రతపై ఇంగ్లండ్ క్రికెట్ ఇప్పటివరకు ఎటువంటి అప్‌డేట్ ఇవ్వలేదు. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ సన్నహాకాల్లో భాగంగా భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌లో ఇంగ్లండ్ తలపడుతున్న సంగతి తెలిసిందే. తొలి రెండు వన్డేల్లో ఇంగ్లండ్ ఘోర పరాభావం చవిచూసింది. ఈ క్రమంలో ఆహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న మూడో వన్డేలోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని ఇంగ్లీష్? జట్టు భావిస్తోంది. ఆఖరి మ్యాచ్‌లో కూడా భారత్ అదరగొడుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. 39 ఓవర్లు ముగిసే సరికి భారత్ 4 వికెట్ల నష్టానికి 260 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో ఓపెనర్ శుబ్‌మన్ గిల్ సెంచరీతో మెరిశాడు. 92 బంతుల్లో తన 7వ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 64 బంతులు ఎదుర్కొన్న గిల్?.. 14 ఫోర్లు, 3 సిక్సర్లతో 112 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు శ్రేయస్ అయ్యర్(78), విరాట్ కోహ్లి(52) హాఫ్ సెంచరీలతో రాణించారు.

**ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఇంగ్లండ్ జట్టు:**

జోస్ బట్లర్ (కెప్టెన్), ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్, సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్‌స్టోన్, జామీ స్మిత్, జామీ ఓవర్టన్, బెన్ డకెట్, బ్రైడన్ కార్స్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, జో రూట్

# తనకు రాజకీయాలతో పనిలేదు




నటుడు సాయిధరమ్ తేజ్ చిరంజీవి గురించి ఎలాంటి కామెంట్స్ చేశారు? రాజకీయాల్లోకి ఎంట్రీ పై సాయి ధరం ఎలాంటి వ్యాఖ్యలు చేశారు? చిరంజీవితో కలిసి ఎప్పుడు నటించబోతున్నారు? సంబరాల ఏటిగట్టు సినిమా గురించి సాయిధరమ్ తేజ్ ఎలాంటి వ్యాఖ్యలు చేశారో తెలుసా? ఆళ్లగడ్డ మండలం అహోబిలం లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని సినీ హీరో సాయి ధరమ్ (దుర్గ) తేజ్ దర్శించుకున్నారు. లక్ష్మీ నరసింహ స్వామికి సాయి దుర్గ తేజ్ తో ప్రత్యేక పూజలు ఆలయ వేద పండితులు నిర్వహించారు. దర్శన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అర్చకులు సాయి ధరం తేజ్ కి అందజేశారు. అనంతరం సాయి ధరం తేజ్ మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను నటించబోయే సంబరాల ఏటిగట్టు సినిమా అప్డేట్స్ చెప్పుకొచ్చారు. యువత బైక్ పై వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. తన పెద్ద మామయ్య మెగాస్టార్ చిరంజీవితో నటించాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నారు. రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ తనకు రాజకీయాలతో పనిలేదని ప్రస్తుతానికి ఈ పూటకు భోజనం చేస్తే చాలు అనుకుంటానని, మాట్లాడినంత ఈజీ కాదు రాజకీయం చేయడం అని అన్నారు. తనకు దగ్గరుండి చూసుకున్న డిపార్ట్మెంట్ కు ఆలయ సిబ్బందికి స్వాగతించిన మెగా అభిమానులకు జనసేన నాయకులకు మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## తెనాలి రామకృష్ణగా నాగచైతన్య?



శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. తండేల్ తో బ్లాక్ బస్టర్ కొట్టిన నాగ చైతన్య త్వరలో తెనాలి రామకృష్ణగా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. దివంగత అక్కినేని నాగేశ్వరరావు పోషించిన పాత్రల్లో తెనాలి రామకృష్ణ చాలా ముఖ్యమైనది. శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. రామలింగడు ఎలా ఉంటాడో అనేది పుస్తకాల కంటే ఎక్కువగా ఏఎన్ఆర్ రూపంలోనే ప్రేక్షకుల మనసుల్లో ముద్రపడ్డాడు. అప్పటి నుంచి ఈ పాత్రను మరొకరు పూర్తి స్థాయిలో పోషించలేకపోయారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ కథ మరోసారి తెరపై రాబోతుందన్న వార్త సినీ అభిమానులను ఆశ్చర్యపరిచింది. తండేల్ సక్సెస్ మీట్‌లో దర్శకుడు చందూ మొండేటి మాట్లాడుతూ.. త్వరలో ఓ చారిత్రాత్మక చిత్రం తెరకెక్కించనున్నట్లు వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే మొదలైందని, ఇప్పటి ప్రేక్షకులకు తెనాలి రామకృష్ణ కథను ఎలా చెప్పాలనే దానిపై ప్రత్యేకంగా పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన బ్యానర్, బడ్జెట్ వంటి వివరాలు ఇంకా వెల్లడించకపోయినా, నాగచైతన్య తెనాలి రామకృష్ణగా కనిపించనున్నాడా? అన్న ప్రశ్న ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. నాగార్జునకు అన్నమయ్య, శ్రీరామదాసు, షిరిడి సాయి వంటి బయోపిక్‌లతో మంచి గుర్తింపు వచ్చినట్టు, నాగచైతన్యకు ఈ సినిమా కెరీర్‌లో ఓ క్లాసిక్‌గా మిగిలిపోతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## విజయ్ దేవరకొండ 'వీడీ12'.. టైటిల్ అదిరిపోయింది



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తోన్న తాజా చిత్రం 'వీడీ 12'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. వీడీ12 టైటిల్ రివీల్ చేయడంతో పాటు టీజర్ విడుదల చేశారు. అయితే ఈ సినిమా టీజర్‌కు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ డబ్బింగ్ చెప్పారు. తాజాగా విడుదలైన టీజర్ రౌడీ హీరో ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటోంది. అయితే ఈ సినిమాకు కింగ్‌డమ్ అనే టైటిల్ ఖరారు చేశారు మేకర్స్. అలాగే వీడీ12 మూవీకి హిందీ టీజర్‌కు యానిమల్ హీరో రణ్‌బీర్ కపూర్ తన వాయిస్ అందించారు. తమిళంలో స్టార్ హీరో సూర్య వాయిస్‌తో టీజర్ విడుదల చేశారు మేకర్స్. మూడు భాషల్లో ముగ్గురు స్టార్ హీరోల వాయిస్‌తో టీజర్‌ను విడుదల చేయడం విశేషం. తాజాగా రిలీజైన టీజర్ చూస్తే ఫుల్ యాక్షన్ మూవీగానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ టీజర్‌లో విజయ్ దేవరకొండ లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇందులో విజయ్ యాక్షన్ సన్నివేశాలు, ఎమోషన్స్ ఆడియన్స్‌ను కట్టిపడేసేలా ఉన్నాయి. ఈ టీజర్‌తో కింగ్‌డమ్‌పై అభిమానుల్లో భారీగా అంచనాలు పెంచేసింది. జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ అందించడం మరోస్థాయికి తీసుకెళ్లింది. ఈ టీజర్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని దేశవ్యాప్తంగా ఎదురుచూసిన అభిమానులకు ఆ కోరిక నేటితో తీరింది. 'జెర్సీ' వంటి కల్ట్ క్లాసిక్ తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమా సూపర్ హిట్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. కాగా.. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు. ఈ కింగ్‌డమ్ చిత్రాన్ని ఈ ఏడాది వేసవిలో మే 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కుప్పకూలిన డైరెక్టర్..ఏమైంది?





ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకుడు అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'తల'. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగింది. అయితే ఈవెంట్‌కి వచ్చిన అమ్మ రాజశేఖర్ సడెన్‌గా కిందపడిపోవడంతో కాసేపటి వరకు అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. సడెన్ గా కింద పడిపోవడంతో డైరెక్టర్ అమ్మ రాజశేఖర్ ఏమయ్యిందని స్టేజిపై ఉన్నవారిలో ఆందోళన మొదలయ్యింది. కాసేపటికి ఆయన తిరిగి స్పృహలోకి వచ్చి, కాసేపు క్రింద అలాగే కూర్చుండిపోయారు. మంచి నీళ్లు తాగి కొద్ది సేపు రెస్ట్ తీసుకుని రిలీఫ్ అయ్యారు. హైబీపీ కారణంగానే అమ్మ రాజశేఖర్ కింద పడిపోయినట్లు తెలుస్తోంది. కాసేపటికే కోలుకొని స్టేజ్ మీదకు రావడంతో టీమ్ అంతా ఊపిరి పీల్చుకుంది. అనంతరం తల సినిమా గురించి మాట్లాడుతూ.. మూడు నాలుగు నెలలుగా స్ట్రెస్ గా ఉన్నాను. అయినా చాలా హ్యాపీగా ఉన్నాను. ఇది నాకు ఛాలెంజింగ్ మూవీ. లైఫ్ లో చాలా స్ట్రగుల్ చూశాను. ఆ టైమ్ లో అమ్మ రాజశేఖర్ కు ఏమైంది అన్ని ప్రశ్నించిన అందరికీ ఈ మూవీతో సమాధానం చెబుతాను. నాలాగే నా కొడుకు రాగిన్ రాజ్ ను కూడా ఆశీర్వదించాలి. హిట్ తరవాత అందరి గురించి మాట్లాడతాను. శ్రీనివాస్ గౌడ్ గారి చేసిన సపోర్ట్ లైఫ్ లాంగ్ మర్చిపోను. మీ లాంటి మంచి వారి కోసమైనా ఈ సినిమా హిట్ కావాలి. 14న విడుదలవుతోన్న తల చిత్రాన్ని మీరంతా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.." అన్నారు.

హీరో రాగిన్ రాజ్ మాట్లాడుతూ.. "తల కథ మా నాన్న(అమ్మ రాజశేఖర్) నాకు రెండేళ్ల క్రితం చెప్పారు. ఆ కథ నుంచి మీ ముందు కొత్త యాక్టర్ గా పరిచయం అవుతున్నాను. నాకు మీ అందరి ఆశీర్వాదాలు కావాలి.ఈ సినిమా కోసం మేమంతా చాలా కష్టపడ్డాం. 14న ఈ చిత్రాన్ని అందరూ చూడండి. ఈ మూవీకి మా నాన్న స్ట్రాంగ్ పిల్లర్ గా ఉన్నారు. నేను కొత్తవాడిని అని అందరూ నాకు చాలా నేర్పించారు. యాక్షన్ సీక్వెన్స్ లలో చాలా దెబ్బలు తగిలాయి.ఈ కథ చూస్తే నా వయసు 18యేళ్లు. ఆ వయసు అబ్బాయి అమ్మ సెంటిమెంట్ తో ఏ లెవల్ కు వెళతాడు అనేది మెయిన్ ప్లాట్. దీంతో పాటు యాక్షన్, రొమాన్స్ అన్ని అంశాలూ ఉన్నాయి. అందరూ ఈ చిత్రాన్ని చూస్తే అమ్మ రాజశేఖర్ ఈజ్ బ్యాక్ అంటారు.." అన్నాడు.





## చీర, హై హిల్స్ వేసుకొని ఫైట్ చేశా

'ఆర్టిస్ట్ గా కొన్ని పాత్రలు చేయాలని ప్రతి నటుడికి ఉంటుంది. భామనే సత్యభామనే, మేడం, చిత్రం భళారే విచిత్రం, రెమో సినిమాలు చూసినప్పుడు ఆర్టిస్టుగా ఇలాంటి గెటప్ చేయాలని ఉండేది. అలాగే ఆడియన్స్ ఇప్పుడు కొత్త కథలని, థీమ్స్ ని కోరుకుంటున్నారు. ఇలాంటి సినిమాలురాక దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతుంది. ఈ జనరేషన్ లో ఒక హీరో అమ్మాయి పాత్ర వేయడం గత 20 ఏళ్లుగా మనం చూడలేదు. ఆ లోటుని భర్తీ చేయాలని ఒక మంచి కథ రావడంతో 'లైలా' చేయడం జరిగింది' అని అన్నారు హీరో విశ్వక్ సేన్. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'లైలా'. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. ఫిబ్రవరి 14న ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా విశ్వక్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..

తొలిసారి ఈ సినిమా కోసం లేడీ గెటప్ వేశాడు. మెకప్‌కే దాదాపు రెండున్నర గంటల సమయం పట్టేది. మేకప్ ఆర్టిస్ట్ నిక్కీ ఎక్కడ కూడా కాంప్రమైజ్ కాలేదు.చాలా నేచురల్ గా వచ్చింది. లైలా క్యారెక్టర్ లో ఫైట్ కూడా చేశాను. చీర, హై హిల్స్ లో ఫైట్ ఎంత కష్టంగా ఉంటుందో మీరే ఊహించుకోండి. దాన్ని ఒక స్టైల్ లో చేసాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. లైలా పాత్రతో పాటు సోను మోడల్ క్యారెక్టర్ కూడా అందరికి నచ్చుతుంది. పబ్లిసిటీలో లైలా డామినేట్ చేస్తుంది. స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు మాత్రం సోను క్యారెక్టర్ ని కూడా చాలా ఇష్టపడతారు. ఫస్ట్ హాఫ్ లో సోను మోడల్ లైఫ్ స్టైల్ ని తన క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేస్తారు. డైరెక్టర్ కథ చెప్పినంత సేపు విపరీతంగా ఎంజాయ్ చేశాను. ఇలాంటి నవ్వులు జనాలకి ఎందుకు ఇవ్వకూదని అనిపించింది. ఇప్పటివరకు చేసిన సినిమాలన్నీ చాలా సీరియస్ గానే వింటాను. కానీ ఈ కథ విన్నప్పుడు మాత్రం చాలా ఎంజాయ్ చేశాను. ఇది అడల్ట్ సినిమా కాదు. యూత్ ఫుల్ కంటెంట్‌తో తెరకెక్కించాం. అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్. ఈ సినిమాకి లిరిక్స్ రాశాను.'మొహమాటం ఏమీ లేదు. నేను రాస్తాను. బాగుంటే పెట్టుకోండి 'అని డైరెక్టర్ తో చెప్పాను. ఆయనకిపెట్టడం జరిగింది. నాకు రాయడం ఇష్టం. లైలా గెటప్ లో నన్ను చూసి ఇంట్లో వాళ్లు చాలా ఎంజాయ్ చేశారు. నవ్వులు వెక్కిరింతలు అన్నీ జరిగాయి.